RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 249 శనివారం, జనవరి 24 2026, పేజీలు - 8 వెల : 3/-




# ఏఐ ఆవిష్కరణల అమలుకు 'ఐకమ్'

- భారీ స్థాయిలో ఏఐ స్కిల్ డెవలప్‌మెంట్
- ఏఐ-ఫస్ట్ స్టార్టప్‌ల వేగవంతమైన అభివృద్ధి
- పరిశోధన-ఇండస్ట్రీల మధ్య బలమైన అనుసంధానం
- భారీ డేటాసెట్‌లు, అత్యాధునిక కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల కల్పన
- కృత్రిమ మేధను ప్రయోగాల దశ నుంచి ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యమని వెల్లడి

## - దావోస్ వేదికగా ఆవిష్కరించిన సీఎం రేవంత్

**దావోస్:** ఇప్పటి వరకు ఏఐ(కృత్రిమ మేధ) అంటే ప్రయోగాలు, స్టార్టప్ డెమోలు, పైలట్ ప్రాజెక్టులకు పరిమితమైంది. ప్రస్తుతం ప్రపం చం ఒక కీలక మలుపులో నిలిచింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్?ను బాధ్యతాయుతంగా, విశ్వసనీ యంగా ప్రజల జీవితాల్లోకి తీసుకెళ్లి ఏవిధంగా అమలు చేయా లన్నదే అసలైన సవాల్. దీనికి పరిష్కారంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకొస్తున్న భారత్‌లోనే తొలి ఎకోసిస్టమ్ ఆధారిత ఓపెన్ ఇన్నోవేషన్ సంస్థ 'ఐకమ్'.ఇది బిగ్ డేటా వినియోగం, ఏఐ నైపుణ్యాల విస్తృత అభివృద్ధి, ప్రపంచ స్థాయి స్టార్టప్‌లకు ప్రోత్సాహం, అత్యాధునిక కంప్యూటింగ్ మౌలిక వసతులతో బాధ్యతాయుత ఏఐ ఆవిష్కరణలకు తెలంగాణను ప్రపంచ వేదికగా నిలబెడుతుంది అని ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి స్పష్టంచేశారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ఐకమ్‌ను రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి, ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్‌కుమార్, ఐకమ్ వ్యవస్థాపక సీఈవో ఫణి నాగార్జున పాల్గొన్నారు.ఇదొక శాశ్వత వ్యవస్థ : ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ప్రయోగాలతోపాటు ఆయా ఆవిష్కరణల అమలుకు కూడా అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ప్రపంచం ఏఐ పైలట్ దశ నుంచి విస్తృత అమలు దశలోకి మారుతున్న తరుణంలో బాధ్యతా యుతంగా, పారదర్శకంగా కృత్రిమ మేధను ఉపయోగించుకునే వేదికగా తెలంగాణను మేం ప్రపంచానికి పరిచయం



చేస్తున్నామని వివరించారు.ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అమలుకు ఒక ప్రయోగ వేదికగా తెలంగాణను నిలిపే లక్ష్యంతో రూపొందించిన తొలితరం సంస్థగా 'ఐకమ్' నిలుస్తుందని రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్య సాధనకు వ్యూహాత్మక దిశ అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఐకమ్ ద్వారా అది సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది భవిష్యత్ ఉద్యోగాలను సృష్టిస్తుందని రేవంత్ వివరించారు. భారత్‌ను టెక్నాలజీ వినియోగదారుడిగానే కాకుండా సృష్టికర్తగానూ మారుస్తుందని' అని సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తంచేశా రు."ప్రపంచవ్యాప్తంగా అనేక ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) పాలసీలున్నాయి. పలు దేశాలు ఇప్పటికే ఏఐ మిషన్‌లను ప్రకటించాయి. వాటిలో చాలావాటికి సాధారణ లోపం ఒకటుంది. అదే అమలుకు అవసరమైన సంస్థాగత నిర్మాణం లేకపోవడం. 'ఐకమ్' ఆ లోపాన్ని భర్తీ చేస్తుంది. ఇది ఒక డిపార్ట్‌మెంట్ కాదు ఏకీకృత ఎకోసిస్టమ్. ఇది ఒక ల్యాబ్ కాదు విస్తృత జనాభా ప్రాతిపదికన సేవలందించే వేదిక. కృత్రిమ మేధపై ప్రయోగాల దశను దాటి జనాభా స్థాయికి తగ్గట్టుగా ఈ సాంకేతికతను అమలు చేసే సామర్థ్యాన్ని కలిగిన భారత సంస్థగా ఇది గుర్తింపు పొందుతుంది" – రేవంత్ రెడ్డి, ముఖ్య మంత్రిఆలో చనల నుంచి ప్రపంచ స్థాయి పరిష్కారాల వరకు : అనంతరం ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ఆలోచనల నుంచి ప్రపంచ స్థాయి పరిష్కారాల దాకా స్పష్టమైన అమలు మార్గాన్ని 'ఐకమ్' అందిస్తుందని వివరించారు. ప్రభుత్వ వ్యవస్థలో ఉండి కూడా స్వయంప్రతిపత్తితో పనిచేసే దీని నిర్మాణం ప్రజల విశ్వాసాన్ని చూరగొంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఎజెంటిక్ ఏఐ యుగంలో బాధ్యతాయుత స్వయంప్రతిపత్తి' అనే అంశంపై నిర్వహించిన చర్చకు ఐకమ్? వ్యవస్థాపక సీఈవో నాగార్జున కోఆర్డినేటర్?గా వ్యవహరించారు.

# ఏ అక్రమాలకు పాల్పడలేదు
## మానసిక క్షోభకు గురిచేశారు



**హైదరాబాద్, జనవరి 23:** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సిట్ ఎదుట విచారణకు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా నార్సింగి నివాసం నుంచి మాజీ మంత్రి హరీశ్ రావుతో కలిసి తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు కేటీఆర్. సిట్ విచారణకు బయల్దేరే ముందు మీడియాతో మాట్లాడిన ఆయన.. గత పదిహేనేళ్లుగా తెలంగాణ రాష్ట్రం కోసం నిబద్ధతతో పనిచేశానని, కేసీఆర్ నాయకత్వంలో ఎలాంటి టైమ్ పాస్ రాజకీయాలు చేయలే దన్నారు. కేసీఆర్ ఏ బాధ్యత అప్పగించినా శక్తివంచన లేకుండా పనిచేశామని తెలిపారు. ప్రత్యర్థుల కుటుంబాలను, పిల్లలను రాజకీయాల్లోకి లాగలేదని, ప్రత్యర్థులపై అక్రమ కేసులు పెట్టి వేధిం చలేదని మాజీ మంత్రి చెప్పుకొచ్చారు.రోజుకో కొత్త డ్రామా.మేనిఫెస్టోలో చెప్పని హామీలను కూడా నెరవేర్చిన నాయకుడు కేసీఆర్ అని బీఆరస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు. రైతు బంధు, కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్.. ఇలా ఎన్నో గొప్ప కార్యక్రమాలు ప్రజల కోసం చేశామని చెప్పారు. గత రెండే ళ్లుగా తెలంగాణ.. పిచ్చోడి చేతిలో రాయిలా మారిపోయిందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే సత్తా రేవంత్ ప్రభుత్వానికి లేదన్నారు. అందులో భాగంగానే కాళేశ్వరం, గొర్రెల స్కామ్, ఫార్ములా ఈ, ఫోన్ ట్యాపింగ్ డ్రామాలా డుతున్నారంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.నాపై వ్యక్తిత్వ హననం జరుగుతోంది.'నా అంతరాత్మ సాక్షిగా చెబుతు న్నాను. నేను ఏనాడూ అక్రమాలకు, అన్యాయాలకు పాల్పడలేదు. నా మీద తీవ్రమైన వ్యక్తిత్వ హననం జరుగుతోంది. నన్ను ఏదో డ్రగ్స్ కేసులోనో, హీరోయిన్లతో సంబంధాల కేసుల్లోనో ఇరికించాలని చూశారు. నన్నే కాకుండా నా కుటుంబాన్ని, పిల్లలనూ మానసిక క్షోభకు గురి చేశారు. అయినా నేను ఎవరికీ భయపడలేదు. ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ విషయంలో నన్ను విచార ణకు పిలిచారు. నేను వెళ్తాను. మా ప్రభుత్వం ఏం తప్పు చేసిందో, అసలు ఎక్కడ తప్పు జరిగిందో వాళ్లు సమాధానం చెప్పాలి. గత రెండేళ్లుగా ఒక సీరియల్‌లాగా లీకులు ఇస్తూ నా మీద వ్యక్తిత్వ హననం చేస్తున్నారు' కేటీఆర్ చెప్పారు. అనంతరం ఆయన బీఆర్ఎస్ కార్యాలయం ్ విచా రణకు బయల్దేరి వెళ్లారు. కేటీఆర్ వెంట మాజీ మంత్రి హరీశ్ రావు కూడా జూబ్లీహిల్స్ పీఎస్‌కు వెళ్లారు.

# ఫోన్ ట్యాపింగ్‌పై కేటీఆర్ ఆత్మపరిశీలన చేసుకోవాలి

**హైదరాబాద్, జనవరి 23:** మాజీ మంత్రి, బీఆర్ఎస్‌వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ. కేటీఆర్ తనపై వ్యక్తిగత హననం చేస్తున్నారని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. రాజ్యాంగం ప్రకారమే విచారణ జరుగుతోందని. రాజకీయ కక్ష సాధింపు ధోరణి ఉంటే, అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు తీసుకునేవాళ్లమని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంపై కేటీఆర్ ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు.



బీఆర్ఎస్‌పై విమర్శలు.ఇద్దరు వ్యక్తుల మధ్య సంభాషణ వినడం వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించినట్లే అని పీసీసీ చీఫ్ తెలిపారు. కేటీఆర్ మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని వ్యాఖ్యానించారు. 'బట్ట కాల్చి మీద వేసి పారిపోతామంటే కుదరదు. అలీ బాబా 420 దొంగల మాదిరి కేసీఆర్ కుటుంబం దోపిడీ చేసింది. స్టువర్ట్‌పురం దొంగల బ్యాచ్ బీఆర్ఎస్ అని తీవ్రంగా విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ దీపం ఆగిపోకుండా 'ఆరనీకుమా ఈ దీపం కార్తీక దీపం' అంటూ కేటీఆర్ రాగాలు తీస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.ఉద్యమ కేసులతో పోల్చొద్దు.ఫోన్ ట్యాపింగ్‌పై కేటీఆర్ మాట్లాడటం హాస్యాస్పదమని, తోడబుట్టిన చెల్లెలు కవిత ఫోన్ ట్యాప్ చేశారని గగ్గోలు పెడుతుంటే సమాధానం లేదని మహేశ్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు తీవ్రమైందని, దీన్ని ఉద్యమ కేసులతో పోల్చడం సరికాదని మహేశ్ గౌడ్ అభిప్రాయపడ్డారు. బీఆర?స్ హయంలో కేవలం మూడు నెలల్లో 547 ఫోన్లు ట్యాప్ అయ్యాయని, తన మిత్రుడి ఫోన్ కూడా ట్యాప్ అయిందని వెల్లడించారు.కవిత ఎపిసోడ్‌పై స్పందిస్తూ.'కవితను చెల్లెలుగా ఎప్పుడూ గౌరవిస్తా. కేసీఆర్ కుటుంబంలో తగాదా లకు మూలం వాటాల పంపకంలో తేడా. కవిత ఇప్పటికైనా నిజాలు మాట్లాడుతున్నందుకు స్వాగతిస్తున్నాం' అని చెప్పారు. అలాగే ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మార్పు ఉండదని పీసీసీ చీఫ్ స్పష్టం చేశారు.

# కేరళలోనూ గుజరాత్ సీన్ రిపీట్
## – త్వరలో అధికార మార్పు తప్పదు

**గుజరాత్ :** గుజరాత్ లో కేవలం ఒక నగరంలో ప్రారంభమైన బీజేపీ ప్రస్థానం, ఆ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే వరకు వెళ్లిందని, ఇప్పుడు కేరళలోనూ అదే జరుగుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇటీవల తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలే అందుకు నిదర్శనమని చెప్పారు. కేరళ ప్రజలు బీజేపీపై విశ్వాసంతో ఉన్నారని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కేరళలో ప్రభుత్వ మార్పు తప్పదని విశ్వాసం వ్యక్తం చేశారు. తిరువనంతపురం నుంచి అమృత్? భారత్? సూపర్?ఫాస్ట్? రైలును ప్రధాని ప్రారంభించిన అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేరళ సీఎం పినరయి విజయన్, గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ పాల్గొన్నారు. ఇక్కడ నేను ఓ కొత్త ఆశను చూస్తున్నాను. మీలోని ఉత్సాహం చూస్తుంటే, కేరళలో నిజంగానే మార్పు వచ్చే అవకాశం ఉందని మాకు విశ్వాసాన్ని ఇస్తోంది. 1987కి ముందు, గుజరాత్‌లో బీజేపీ ఒక సాధారణ పార్టీగా ఉండేది. 1987లో మొదటిసారిగా బీజేపీ అమ్దావాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను గెలుచుకుంది. సరిగ్గా ఈ రోజు మీరు తిరువనంతపురంలో గెలిచినట్లే. అక్కడి నుంచి గుజరాత్?లో ప్రారంభమైన పరంపరలో, ప్రజలు మా పనిని చూశారు. మా పార్టీ ప్రవర్తనను అంచనా వేశారు. దాని ఫలితంగా, గత అనేక దశాబ్దాలుగా అక్కడి ప్రజలు మాకు అవకాశాలు ఇస్తూనే ఉన్నారు. ఇదంతా ఒక నగరంతో ప్రారంభమైంది.



కేరళలో కూడా, ఇది ఒక నగరంతోనే ప్రారంభమైంది. అందుకే నేను చెబుతున్నాను. కేరళ ప్రజలు బీజేపీపై విశ్వాసంతో మాతో జతకట్టారు.– నరేంద్ర మోదీ, ప్రధానమంత్రివికసిత్ భారత్ లక్ష్యం వైపు యావత్ దేశం సమష్టిగా పనిచేస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. వికసిత్ భారత్?లో మన నగరాలు కీలక పాత్ర పోషించనున్నాయని పేర్కొన్నారు. గత 11 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం పట్టణ మౌలిక సదుపాయాలపై భారీగా పెట్టుబడులు పెడుతోందని వెల్లడించారు. దీనివల్ల దేశవ్యాప్తంగా వీధి వ్యాపారులు, తోపుడు బండ్ల వ్యాపారులు, ఫుట్?పాత్ వ్యాపారులకు ప్రయోజనం చేకూరుతుంది" అని మోదీ అన్నారు.

# పార్లమెంటును రద్దు చేసిన ప్రధాని
## - 60 ఏళ్లలో ఇదే తొలిసారి!



**జపాన్:** పార్లమెంటును రద్దు చేశారు ప్రధానమంత్రి తకాయిచి. ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేవలం మూడు నెలలకే సనాయె తకాయిచి కీలక నిర్ణయం తీసుకు న్నారు. శుక్రవారం ప్రతినిధుల సభను రద్దు చేసి, ఫిబ్రవరి 8న ముందస్తు ఎన్నికలు నిర్వ హిస్తున్నట్లుగా ప్రకటించినట్లు స్థానిక మీడి యా సంస్థ పేర్కొంది. తన ఆర్థిక భద్రతా విధాన ఎజెండాకు ప్రజల మద్దతు కోరుతూ ఆమె ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 465 మంది సభ్యులున్న దిగువ సభను రద్దు చేసి, ఈ నిర్ణయం తీసుకోవడం 60 ఏళ్లలో ఇదే తొలిసారి కావడం గమనార్హం

# మా టార్గెట్ ఇదే
## – తెలంగాణ అభివృద్ధిపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక వివరణ!



**హైదరాబాద్, జనవరి 23:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఒక స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతోందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఏస్ టెక్ 2026 ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను వివరించారు. 2047 సంవత్సరం నాటికి మన రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇందుకోసం ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు వెళ్తోందని తెలిపారు. హైదరాబాద్ నగరం ప్రపంచ స్థాయి పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మంత్రి పేర్కొన్నారు. ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మిట్?లో సుమారు 5.75 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను సాధించడం రాష్ట్ర అభివృద్ధికి నిదర్శనమని చెప్పారు. ముఖ్యంగా ఐటీ, ఫార్మా రంగాలతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతికతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, దీనివల్ల యువతకు భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన వెల్లడించారు.రాష్ట్ర రవాణా ముఖచిత్రాన్ని మార్చేందుకు రీజినల్ రింగ్ రోడ్డు ఒక గేమ్ చేంజర్ కాబోతోందని కోమటిరెడ్డి వివరించారు. ఔటర్ రింగ్ రోడ్డును, రీజినల్ రింగ్ రోడ్డును కలుపుతూ మొత్తం 39 రేడియల్ రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు తగ్గడమే కాకుండా, నగర శివారు ప్రాంతాలు కూడా వేగంగా అభివృద్ధి చెందుతాయని ఆయన చేశారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం ఎంత బలంగా ఉందంటే, ఇటీవల జరిగిన వేలంలో ఎకరం భూమి ధర 174 కోట్లు పలికిందని ఆయన గుర్తు చేశారు.

# సీఎం అధ్యక్షతన ఎస్ఎల్‌బీసీ సమావేశం

**అమరావతి, జనవరి 23:** దావోస్ పర్యటన ముగించుకుని (శుక్రవారం) ఆంధ్రప్రదేశ్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. వచ్చీరా గానే నేరుగా సచివాలయానికి చేరుకుని రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిట సమావేశానికి హాజర య్యారు. సీఎం అధ్యక్షతన జరిగిన 233, 234వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో వార్షిక రుణ ప్రణాళిక అమలు, వ్యవసాయ రుణాలు, ఎంఎస్‌ఎం ఈలకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించనున్నారు సీఎం. వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.2.96 లక్షల కోట్ల మేర రుణాలను బ్యాం కర్లు అందజేశారు. అలాగే కౌలు రైతులకు



రూ.1,490 కోట్ల మేర వ్యవసాయ రుణాలిచ్చారు. ఎంఎ స్ఎంఈలకు రూ. 95,714 కోట్ల మేర రుణాలను బ్యాంకర్లు జారీచేశారు. ఈ సమావేశంలో అమరావతిని ఫైనాన్షియల్ హబ్‌గా తీర్చిదిద్దే అంశంపై సీఎం చంద్రబాబు చర్చించనున్నారు. రాజధానిలో సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్(సీబీడీ) ఏర్పాటుపై బ్యాంకర్లతో చంద్రబాబు సమాలోచనలు జరిపారు.

# సప్త సముద్రాల అవతల దాక్కున్నా వదలం



**హైదరాబాద్, జనవరి 23:** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆరస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిట్ విచారణకు హాజరైన క్రమంలో పోలీసుల అత్యుత్సాహంపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కుట్రపూరి తంగా, ఉద్దేశపూర్వకంగా తమపై కేసులు పెట్టారని తెలిపారు. ఈ కేసులో కేటీఆర్ విచారణకు హాజరయ్యా రని.. రేవంత్ రెడ్డిని కూడా ఫోన్ ట్యాపింగ్‌పై విచారించాలని డిమాండ్ చేశారు.జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లకుండా బీఆరస్ నాయకులపై పోలీసుల దౌర్జన్యాన్ని నిరసిస్తూ మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, క్రాంతి నాయక్, ఇతర బీఆర?స్ నాయకులు జూబ్లీహిల్స్‌లోని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పోలీసుల వైఖరిని హరీశ్‌రావు నిలదీశారు. కుట్రపూరితంగా వ్యవహరిస్తున్న పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు.కావాలనే రిటైర్మెంట్ దగ్గరగా ఉన్న అధికారులను సిట్ లో పెట్టి మా మీద ప్రయోగాలు చేస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. అధికారులు అన్యాయంగా, అక్రమంగా వ్యవహరిస్తే, ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది పెట్టాలని ప్రయత్నం చేస్తే ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. చట్టాన్ని అతిక్రమించినా, న్యాయబద్ధంగా వ్యవహరించకపోయినా, తప్పుడు లీకులు ఇచ్చినా ఆ పోలీసులను వదిలిపెట్టేది లేదని పేర్కొన్నారు. అంతకు అంత అనుభవిస్తారు..

## మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసాలు



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**గుమ్మడిదల ప్రాథమిక పాఠశాలలో వసంత పంచమి వేడుకలను మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నం శెట్టి మౌనిక ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్నారుల చేత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం చేయించారు . వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య సరస్వతీ మాత పూజ నిర్వహించి చిన్నారులకు అక్షరాలు దిద్దించారు. అక్షరాభ్యాస మహోత్సవంలో సరస్వతీ అమ్మవారి వద్ద పూజ చేయించిన పలక, బలపం తదితర వాటిని చిన్నారులకు అందించారు ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మాజీ సర్పంచ్ తులసీదాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, మాద నర్సింలు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు

## పేదలకు,అండగా నిలుస్తూ సాయం చేసిన యవ నాయకులు నరేందర్ రెడ్డి

**- ప్రజలకు అండగా ఎం ఎన్ ఆర్**



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**ఎంఎనర్ యువసేన వ్యవస్థాపకుడు మూడు చింతల నరేందర్ రెడ్డి పేదలకు,అండగా నిలుస్తూ సాయం చేస్తూ ఆదుకుంటున్నారు. గురువారం నాడు గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని ఎస్సీ కాలనీ చెందిన పల్లె మల్లమ్మ అనారోగ్యంతో మృతిచెందగా తన కుమారుడు పల్లె నాగేష్ కు ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి అండగా నిలిచి ధైర్యం ఇచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు.. ఆయనతోపాటు మాజీ సర్పంచులు ఇందెల సురేందర్ రెడ్డి, మండలి తులసిదాస్,ఆకుల ఆంజనేయ లు, రామా గౌడ్, తుడుం శీను,రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, కర్ణాకర్,సంతోష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,హరీష్,అజార్, అశోక్, యాదగిరి మహమ్మద్ నర్సింలు,రమేష్,డప్పు శీను, సుధాకర్, సురేష్, సాయి, లింగం తదితర నాయకులు పాల్గొన్నారు.

## భద్రతపై అవగాహన సదస్సు




**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** మల్లారెడ్డి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో టోల్గేట్ వద్ద రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు వాహనదారులను ఆపి వారికి హెల్మెట్ ధరించి వాహన నడపాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ మెడిసిన్ సిబ్బంది,సుష్మ, అద్వర్యం లో ఇంచార్జి డాక్టర్ త్రివేణి ప్రోగ్రాం అధికారి డాక్టర్ అభిషేక్, మహేందర్ జూనియర్ డాక్టర్లు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే ప్రమాణ స్వీకారానికి హాజరైన ప్రముఖులు



**కుత్బుల్లాపూర్: వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....**
తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ టియుడబ్ల్యూజేహెచ్143 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు బొంగునూరు కిషోర్ రెడ్డి, బాచుపల్లి మాజీ సర్పంచ్ మాజీ కార్పొరేటర్ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ఫోర్ లీడర్ ఆగం పాండు ముదిరాజ్ బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ బట్ట పాల కృష్ణ నాయకులు సిద్ధన్నోళ సంజీవరెడ్డి, పండుగ వెంకటేష్ ముదిరాజ్, సాదు యాదవ్, సోమ్మన్న, శ్రీధర్ రెడ్డి, పర్ష శ్రీశైలం ,యాదవ్ తదితరులు పాల్గొని నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన అధ్యక్ష కార్యదర్శులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పట్టుదలతో చదివి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలి

**- టి.జి.ఐ.ఐ.సి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య**








**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:**
సంగారెడ్డి పట్టణం లోమహాత్మా జ్యోతి బాపూలే బిసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల అదనపు తరగతి గదుల ప్రారంభం, డైనింగ్ హాల్ శంకుస్థాపన లో పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, కలెక్టర్ ప్రావీణ్యసంగారెడ్డి పట్టణంలోని మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో రూ.22 లక్షల వ్యయంతో నిర్మించిన మూడు అదనపు తరగతి గదులను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టి.జి.ఐ.ఐ.సి చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అదేవిధంగా రూ.24 లక్షలతో నిర్మించనున్న డైనింగ్ హాల్కు శంకుస్థాపన చేశారు.పాఠశాల భవనానికి రూ.14.5 లక్షల వ్యయంతో ప్రత్యేక మరమ్మత్తులు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా టి.జి.ఐ.ఐ.సి చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల కోసం ముఖ్యమంత్రి ఏది అడిగినా కాదనకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని తెలిపారు. గురుకులాల్లో నాణ్యమైన విద్యతో పాటుఅవసరమైన అన్ని మౌలిక వసతులు అందిస్తున్నామని చెప్పారు.విద్యతోనే సామాజిక మార్పు సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు పెద్ద కలలు కనాలని, వాటిని సాధించేందుకు పట్టుదలతో చదివి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీ భావన ఉండాలని అన్నారు. పదవ తరగతికి మాత్రమే కాకుండా అన్ని తరగతులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రతి తరగతిలో పది మంది విద్యార్థులతో గ్రూపులు ఏర్పాటు చేసి సబ్జెక్టులపై గ్రూప్ డిస్కషన్ నిర్వహించేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో ఈ పాఠశాల నంబర్ వన్ స్థానం లో నిలవాలని ఆమె కోరారు.ఈ సందర్భంగా పాఠశాల సైన్స్ ల్యాబ్కు అవసరమైన పరికరాల కొనుగోలుకు నిధులు మంజూ రు చేయాలని పాఠశాల ప్రిన్సిపల్ ధనరాజ్ కోరారు. ఇందుకు లక్ష రూపాయలకు పైగా ఖర్చు అవుతుందని తెలియజేయగా, వాసవి మా ఇల్లు ఎన్జీవో ఆర్గనైజేషన్ తరపున అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అనంత తోపాజీ కిషన్ సైన్స్ ల్యాబ్కు అవసరమైన పరికరాల కొనుగోలుకు కావాల్సిన మొత్తం నిధులను అందజేస్తామని ప్రకటించారు. ఈ సందర్భ ంగా విద్యార్థులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నాణ్య మైన విద్య, మెరుగైన మౌలిక వసతులతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఉంటే ఏ లక్ష్యమైనా సాధించవచ్చన్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరి కుటుం బానికి, సమాజానికి గర్వకారణంగా నిలవాలని సూచించారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిఅన్నారు.చాలామంది విద్యార్థులకు సబ్జెక్టులపై అవగాహన ఉన్నప్పటికీ, ఆత్మవిశ్వాసంతో వ్యక్తపరచలేకపోతు న్నారని పేర్కొన్నారు. కాన్ఫిడెన్స్తో చదవడం ఎంతో అవసరమన్నారు. విద్యతో పాటు సామాజిక, నైతిక విలువలను కూడా విద్యార్థులకు నేర్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఉపాధ్యాయులు నిరంతరం చేయూతనివ్వాలని సూచించారు. అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని మూడు నెలల్లోపు పూర్తి చేసినట్లు, అలాగే డైనింగ్ హాల్ నిర్మాణాన్ని ఒకటి / రెండు నెలల లోపు పూర్తి చేసి అందించాలని పంచాయతీరాజ్ డీఈ దీపక్?ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్ , సంగారెడ్డి మార్కెట్ చైర్మన్ రామచంద్ర నాయక్, ఆర్సీఓ రాజేశం, పాఠశాల ప్రిన్సిపల్ ధనరాజ్, పంచాయతీరాజ్ డీఈ దీపక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని విభాగాల ఉద్యోగులతో కలిసి ఆయన ఓటరు ప్రతిజ్ఞ చేశారు

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**
జాతీయ ఓటరు దినోత్సవాలను పురస్కరించుకొని అందులో భాగంగా ఈరోజు మెదక్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ నగేష్, డిఆర? భుజంగరావు జిల్లా అధికారులు కలెక్టరేట్ అన్ని విభాగాల ఉద్యోగులతో కలిసి ఆయన ఓటరు ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 16వ జాతీయ ఓటరు దినోత్సవంలో "నా భారత్ – నా ఓటు" అనే నినాదంతో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వివిధ రకాల కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగిందన్నారు. ఈనెల 25వ తారీఖున ఓటర్ నమోదుపై ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు., నూతనంగా నమోదు కాబడిన ఓటర్లను గుర్తించి వారికి ఓటరు




గుర్తింపు కార్డులను అందించడం జరుగుతుందని,ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటరు దినోత్సవ నినాదాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో ఓటరు ప్రతిజ్ఞ చేయాలని, సంబంధిత ఫోటోలు, వీడియోలను ఆయా శాఖల సోషల్ మీడియా ఖాతాలలో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు.ఓటరు ప్రతిజ్ఞ వాట్సాప్ గ్రూపుల ద్వారా అందరికీ చేరే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఓటరు నమోదు ప్రతిజ్ఞ చేశారు.భారతదేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడుతూ, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల పవిత్రతను నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు హక్కును వినియోగిస్తామని ఇందు మూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము.ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పోలీస్ సిబ్బందితో ప్రతిజ్ఞ

**- ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి పునాది**

**- మెదక్ జిల్లా అదనపు ఎస్పీ. మహేందర్**

**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**
జనవరి 25న జరుపుకునే జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలోని పరేడ్ గ్రౌండ్లో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ . ఎస్. మహేందర్ .ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై పోలీస్ సిబ్బందిలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ .మాట్లాడుతూ, భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఓటు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్యం బలంగా ఉండాలంటే ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని సూచించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారు ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించడం ద్వారా



యువతకు ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం కల్పించారని గుర్తుచేశారు. యువత భాగస్వామ్యం వల్ల ప్రజాస్వామ్యానికి మరింత బలం చేకూరుతుందని పేర్కొన్నారు.ఓటు హక్కు ప్రతి పౌరుడికి లభించిన అత్యంత విలువైన రాజ్యాంగ హక్కు అని, ఎన్నికల సమయంలో మతం, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా, నిస్పక్షపాతంగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం చివరగా పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో కింది విధంగా ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు:భారతదేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై సంపూర్ణ విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదా యాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత మరియు ప్రశాంత ఎన్నికల గౌరవాన్ని కాపాడుతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఏ విధమైన ఒత్తిడులకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో మెదక్ ఏఆర్ డియస్పి రంగా నాయక్, ఆర్?ఐ శైలేందర్, ఆర?స్సైలు నరేష్, హరీష్, పోలీస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భవిష్యత్తు విద్యుత్ వాహనాలదే

**- ఈవీ చార్జింగ్ స్టేషన్ల ద్వారా యువతకు ఉపాధి**
**- పటాన్చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**
**పటాన్చెరులో తొలి విద్యుత్ వాహనాల చార్జింగ్ స్టేషన్ ప్రారంభం**






**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**
పర్యావరణ పరిరక్షణ, ఇంధన పొదుపు అంశాలలో విద్యుత్ వాహనాలు గణనీయమైన ప్రగతి సాధిస్తున్నాయని.. భవిష్యత్తు అంతా విద్యుత్ వాహనాలదేనని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫిల్లింగ్ స్టేషన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జిఎంఆర్ థండర్ ఈవి చార్జింగ్ స్టేషన్ ను శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో ఇటీవల విద్యుత్ వాహనాల వినియోగం పెరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యుత్ వాహనదారుల సౌకర్యార్థం చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం వ్యక్తిగత, ప్యాసింజర్ వాహనాల కొనుగోలులో విద్యుత్ వాహనాలకే వినియోగదారులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం విద్యుత్ వాహనాల కొనుగోలు అంశంలో పెద్ద ఎత్తున రాయితీలు అందిస్తుందని తెలిపారు. స్వయం ఉపాధి కోసం నేటి తరం యువత చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు విషయంలో ఆసక్తి కనబరచాలని విజ్ఞప్తి చేశారు. ఈవీల వినియోగం వలన పర్యావరణంతో పాటు భారత ఆర్థిక వ్యవస్థకు ఎంతగానో మేలు కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో థండర్ ప్లస్ సంస్థ సీఈఓ రాజు, జనరల్ మేనేజర్ సతీష్, రాకేష్, భద్రాల భాస్కర్ రెడ్డి, శ్రీనాథ్, కౌశిక్, శ్రేయ, తదితరులు పాల్గొన్నారు.

# తారా ప్రభుత్వ కళాశాలలో పరాక్రమ దివస్ ఉత్సవాలు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన?స?స్ విభాగాలు మరియు ఎన్సిసి విభాగము ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని పరాక్రమ దివస్ను నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల తెలిపినారు. భారతదేశపు గొప్ప స్వాతంత్ర్య సమరయోధులలో నేతాజీ సుభాష్ ఒకరిని స్వాతంత్ర సమరంలో అతివాదులలో ఒకరుగా పేరుపడి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసి జపాన్ వంటి ఇతర దేశాల సహాయముతో వారితో పోరాడి స్వాతంత్రము రావడానికి కారణమైన వారిలో సుభాష్ చంద్రబోస్ ఒకరని ఆయన జయంతిని పురస్కరించుకుని జనవరి 23 న పరాక్రమ్ దివస్ జరుపుకుంటామని తెలిపినారు . ఈ జాతీయ దినోత్సవం ఆయన ధైర్యం, దృఢ సంకల్పం మరియు దేశానికి చేసిన నిస్వార్థ సేవను తెలుపుతుందని అన్నారు. ఈ రోజు విద్యార్థులు మరియు యువతకు కష్టకాలంలో కూడా ధైర్యం మరియు దేశభక్తిని అనుసరించడానికి సుభాష్ చంద్రబోస్ మార్గదర్శకులని తెలిపినారు. యువత కష్ట కాలంలో సుభాష్ చంద్రబోస్ ను ఆదర్శంగా తీసుకుని దేశ సేవ చేయడానికి ముందు ఉండాలని ఇతడి ఆదర్శాలను పాటిస్తూ దేశభక్తితో యువత ముందుకు సాగినప్పుడు భారతదేశపు కీర్తి ప్రతిష్టలు ప్రపంచంలో ఉన్నత స్థాయిలో ఉండడానికి అవకాశం ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, ఎన?స?స్ అధికారులు డాక్టర్ సదయకుమార్ ,డాక్టర్ వాణి, వివిధ విభాగాల అధిపతులు, కళాశాల అధ్యాపక బృందము, విద్యార్థిని విద్యార్థులు, ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )** కలెక్టరేట్ కార్యాలయంలో మున్సిపాలిటీ ఎన్నికల విధులు నిర్వహించే ఆర్ ఓ ఏ ఆర్ ఓ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, సంబంధిత ఆర్వో ఏఆర్వోలతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్వో ఎ ర్వోలకు పలు కీలక సూచనలు మార్గదర్శకాలు చేశారు. ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికలు చాలా కీలకమైనవని అన్ని అంశాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. మున్సిపాలిటీ ఎన్నికలు నాలుగు మున్సిపాలిటీలు కలిసి. 15 0 పోలింగ్ కేంద్రాలు, 75 వార్డులు ఉన్నాయన్నారు ఒక ఆర? కి మూడు పోలింగ్ కేంద్రాలు అప్పగించి నట్లు . ఆర్వో నోటిఫికేషన్ విడుదల అయిన వెంటనే నోటిఫికేషన్ తేదీ నుండి మూడు రోజులపాటు నామినేషన్లు తీసుకోవాలని నాలుగో రోజు స్క్రూటీని చేయాలని వ్యాలిడిటీ నామినేషన్లు డిస్ప్లే చేయాలని నామినేషన్లు ఉపసంహరణ ఉంటుందన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థి మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ అయి ఉండాలన్నారు ప్రాపోజర్ మాత్రం ఆ వార్డుకు సంబంధించిన ఓటర్ అయి ఉండాలని చెప్పారు. పోటీదారుడు ఏ వార్డులోనైనా పోటీ చేయవచ్చని సూచించారుఎన్నికల ముందు ఎన్నికల సామాగ్రి సేకరించడం ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్ సిద్ధం చేసుకోవడం టెండర్, చాలెంజ్ ఓట్స్, పి ఓ డైరీ అన్ని పత్రాలు నింపడం , పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీలింగ్ కౌంటింగ్ ప్రక్రియ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ నియామకం, నియామక పత్రాలు అందించడం తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి, సంబంధిత మున్సిపల్ కమిషనర్స్, ఆర్వో ఏఆర్వోలు పాల్గొన్నారు

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి (పరాక్రమ దివస్) వేడుకలు ఘనంగా

**- మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ**





**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్,** మేడ్చల్ జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద ఆర్ మల్లికార్జున్ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలల్లో చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుడు,ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి 129వ జయంతి (పరాక్రమ దివస్) శుభాకాంక్షలు సందర్భంగా జై హింద్ నినాదంతో ప్రజల్లో స్వాతంత్రోద్యమ పోరాట స్ఫూర్తిని రగిలించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ ని తెలుపుతూ మీ రక్తాన్ని ఇవ్వండి? మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అని గర్జించిన సింహం,నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించి యువ భారతావనికి ఆదర్శంగా నిలిచిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను స్మరించుకోవాలని మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ తెలుపుతూ ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటానికి కూడా వెనుకాడని నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అంకితం చేసిన అగ్రశ్రేణి నాయకుడని అన్నారు. ఆయన చూపిన ధైర్యం, క్రమశిక్షణ,దేశభక్తి భావజాలమే నేటి రాజకీయ నాయకులు మరియు యువత అనుసరించాల్సిన మార్గమని మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ పేర్కొన్నారు.దేశం కోసం పోరాడిన నేతాజీ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఇలాంటి కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ మల్లికార్జున్ స్వామి సేవా సంస్థ చైర్మన్,మాజీ యం పి టి సి సభ్యులు ఆర్ మల్లికార్జున్ స్వామి,మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ,మాజీ వార్డు మెంబర్ ధాత్రిక లక్ష్మణ్ వంజరి,యువ నాయకులు సత్యనారాయణ రాజి రెడ్డి,పెంజర్ల సాయి యాదవ్ బాలు,సునీల్,రామకృష్ణ,బద్రినాథ్ పంతులు,కవి రాజు,నాగరాజు స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్ఠ కమిటీ సభ్యులు,మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, యువకులు,మహిళలు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామపంచాయతీల నిర్మాణమే లక్ష్యంగా నూతన సర్పంచులు పని చేయాలి కలెక్టర్

**- జిల్లాలో ఆదర్శ గ్రామాలుగా గ్రామపంచాయతీలను తీర్చిదిద్దే బాధ్యత సర్పంచ్లు దేనని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు**





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )** తెలంగాణ ప్రభుత్వం డిగ్రీ కళాశాల ఆవరణలో సర్పంచులు మొదటి విడత శిక్షణ ముగింపు కార్యక్రమంలో డిపిఓ యాదయ్య, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, సంబంధిత సర్పంచులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ ముగింపు కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూగ్రామాల అభివృద్ధి లో సర్పంచ్ ల పాత్ర చాల ముఖ్య మని, గ్రామాలు అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలని పంచాయతీ పాలన విధులు,అభివృద్ధి కి సంబంధించిన శిక్షణ కార్యక్రమములో అనేక అంశాలపై అవగాహన పెంపొందించామని తద్వారా గ్రామాల అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు..సర్పంచ్ లు బాగా పని చేస్తేనే వారి గ్రామాలకు మంచి పేరు వస్తుందన్నారు.పంచాయతీ రాజ్ చట్టం లో సర్పంచ్ లకు పొందు పరిచిన అధికారాలు, విధులు తదితర అంశాల ను గ్రామాభివృద్ధి పథకాలు, ఆదర్శ గ్రామపంచాయతీ ల నిర్మాణం తద్యమని తెలిపారు.శిక్షణ పొందిన నూతన సర్పంచులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమం లో డి ఎల్. పి ఓలు సాయిబాబా, మెదక్ సురేష్ బాబు,శివంపేట ఎంపీఓ తిరుపతిరెడ్డి, నర్సాపూర్ ఎంపీఓ మహమ్మద్ మోజం హుస్సేన్ లు, నూతన సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ లో ఉన్నాయన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పాఠశాల ల నిర్మాణం పనులు, సన్న బియ్యం పంపిణీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గ్రామం లో అమలు పరచాలని అన్నారు. గ్రామాల్లో శానిటేషన్ నిర్వహణ, త్రాగు నీటి ఎద్దడి లేకుండా చూడడం లాంటి ప్రధాన అంశాల్లో సర్పంచ్ లు చురుకుగా పని చేయాలిసిన అవసరం ఉందన్నారు.

ప్రతీ గ్రామం శుభ్రం గా ఉంచాలన్నారు. పంచాయతీ రాజ్ చట్టం లోని గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ,

# కిష్టాపూర్ లో బట్టల షాప్ ప్రారంభం



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ.** కష్టమర్లను నమ్మకాని నిలబెట్టుకుంటూ నాణ్యమైన బట్టలు అమ్మాలను మేడ్చల్ మున్సిపల్ 4వ వార్డు మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ సూచించారు. జీహెచ?ంసి పరిధిలో కిష్టాపూర్ పూడూర్ పరిధిలోని కిష్టాపూర్ లో బట్టలు, షూ షాపును మేడ్చల్ మున్సిపల్ 4వ వార్డు మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ ప్రారంభించారు. కష్టమర్లను నమ్మకాని నిలబెట్టుకుంటూ నాణ్యమైన బట్టలు అమ్మాలను అమ్మాలని యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రి కుమార్ కురుమ, , దగ్గు పవన్ ముదిరాజ్, బండ మీది మహేష్ ముదిరాజ్తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ సర్కిల్ నూతన డి సి పీ వాణి రెడ్డి ని కలిసి నా బీజేపీ నాయకులు..



**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా వచ్చిన వాణి రెడ్డి ని నాగారం డివిజన్ బీజేపీ నాయకులు మర్యాదపూర్వను కలవడం జరిగింది. నాగారం మున్సిపాలిటీలో ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ జిల్లా బిజెపి సీనియర్ నాయకులు తడిసిన సూర్య శేఖర్ రెడ్డి జూపల్లి నరేష్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల్లో రవిరాజ్ రాథోడ్



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా స్వాతంత్ర్య సమరయోధుడు, మహానాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నేషనల్ బంజారా మిషన్ ఇండియా (ఎన్.బి.ఎం.ఐ) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో నేతాజీ దేశ స్వాతంత్ర్య పోరాటంలో చేసిన సేవలు, ఆయన చూపిన త్యాగం, ధైర్యం, దేశభక్తి గురించి నాయకులు ప్రసంగించారు.నేతాజీ ఆశయాలను నేటి యువత అనుసరించాలని, ఆయన చూపిన మార్గంలో నడిచి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జరుపల హరి నాయక్ , ఎలమంచిలి రమేష్ చౌదరి,ఎన్.బి.ఎం.ఐ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దైవచింతనాతో మానసిక ప్రశాంతత పి ఏ సి చైర్మన్ ఆర్కే పూడి గాంధీ



**కూకట్ పల్లి జనవరి 23 (వాస్తవ తెలంగాణ)** కూకట్ పల్లి మునిసిపల్హైదర్ నగర్ డివిజన్ నిజాంపేట్ రోడ్డు లోని సెవెన్ హిల్స్ కాలనీ లో గల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల ఏక వింశ:(21 వ) వార్షిక బ్రహ్మోత్సవం సందర్భంగా శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల దివ్య తిరుకళ్యాణ మహోత్సవం కార్యక్రమం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు ఉప్పలపాటి శ్రీకాంత్ దేవాలయం ఈ ఓ సత్యనారాయణ భక్తులతో కలిసి స్వామి వారికి సమర్పించి ప్రత్యేక పూజలు చేసినపి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణం సందర్భంగా పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను అందచేయడం చాలా సంతోషంగా ఉంది అని వెంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండలని, స్వామి వారి దైవ చింతనతో మానసిక ప్రశాంతత అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మోహన్ ముదిరాజు, గంగాధర్, బాలు, ఉత్సవ కమిటీ సభ్యులు కె ఆర్ కె రాజు, శ్రీ హరి,అప్పిరెడ్డి, సాంబ శివ రెడ్డి, కుమార స్వామి, కడియాల శివ ,సుజాత, సుబ్రమణ్యం, నరేష్, వెంకట నారాయణ, సత్యనారాయణ రావు,రాధ కృష్ణ, రామ కృష్ణ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# టి ఈ ఎన్ జే యు కుత్బుల్లాపూర్ నూతన కమిటీ నియామకం



**కుత్బుల్లాపూర్: వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ యూనియన్ (టి ఈ ఎన్ జే యు) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నూతన కమిటీ కన్వీనర్ గా ఎర్రోళ్ల కృష్ణ, కో కన్వీనర్ గా ఉదయ్ కుమార్ లను ఏకగ్రీవంగా నియమించారు. రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ, టి యు డబ్ల్యూ జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కోలా వెంకట్, మరియు ప్రధాన కార్యదర్శి కొలెపాక వెంకట్ ఆధ్వర్యంలో ఈ కమిటీని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం మరియు సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీ శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మరియు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నివాళులు అర్పించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి జనవరి 23 (వాస్తవ తెలంగాణ)**
కూకట్ పల్లి మునిసిపల్ అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ సుభాష్ చంద్ర బోస్ నగర్ లో భారతదేశ స్వాతంత్రం కొసం పోరాడిన, భారతదేశ కీర్తి కిరీటం నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి సందర్భంగా అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర పోరాటంలో తనకంటూ ఓ ప్రత్యేకత సాధించుకున్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలు మనందరికీ ఆదర్శమని అన్నారు. స్వాతంత్ర పోరాటం అహింసా మార్గంలోనే కాదు వీర మార్గంలోనూ బ్రిటర్లపై పోరాడుదామని పిలుపిచ్చిన మహావీరుడు.. సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన యోధుడు సుభాష్ చంద్రబోస్ అని గుర్తుచేశారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, జి. రవి, గోపాల్.భాస్కర్, పోశెట్టిగౌడ్, షేక్ బీబీ, మజర్, లింగం, సుధాకర్, సత్తయ్య, రమేష్, రాజు గౌడ్, మహేష్, రవీందర్, ఖలీమ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ల పంపిణీ. చేసిన. ఎమ్మెల్యే.

**- అతివేగం ప్రమాదకరం, హెల్మెంట్ వాడకం మన ప్రాణాల్ని కాపాడుతుంది.**





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**
రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యం లో మెదక్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం నుండి ఆటోనగర్ నుండి రాందాస్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహిం చారు. రోడ్డు భద్రతపై యువతకు అవగాహన కలిగించే విధంగా అతివేగం ప్రమాదకరం .హెల్మెట్ దారుణ మన ప్రాణాల్ని రక్షిస్తుంది. రోడ్డు భద్రతా నియమాలు పాటిద్దాం సురక్షితంగా గమ్యాన్ని చేరదాం అనే అనే నినాదాలతో పురవీధులు మారుమోగాయి. రాందాస్ చౌరస్తా ఏరియాలో రోడ్డు భద్రత నియమాలపై. ప్రతిజ్ఞ నిర్వహించి అనంతరం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ యువత వేగాన్ని నియంత్రించుకోవాలని మనిషి జీవితం చాలా విలువైం దని అందులో ప్రాణం విలువ వెలు. కట్టలేనిది అన్నారు జిల్లాలో రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ ద్విచక్రధ వాహనదారులే ఉన్నారని. వారు నిబంధనలు పాటించకుండా. ప్రయాణం చేయడం వల్ల విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగం రవాణా శాఖ ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ట్రాఫిక్ నిబంధనలపై సూచనలు సలహాలు ద్వారా ప్రమాదాలు కాస్త తగ్గుముఖం పట్టాయని చెప్పారు. అంతకుముందు కలెక్టరేట్ కార్యాలయ ఆవరణ దగ్గర. ద్విచక్ర వాహనదారులకు ఎమ్మెల్యే హెల్మెట్లు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారుడు కి హెల్మెట్ తప్పనిసరి అని. చెప్పారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఉద్యోగులు తోపాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ద్విచక్ర వాహన ఉన్న ఉద్యోగులకు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నిబంధనలు తీసుకురావడం జరిగింది అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై. ప్రజలు అవగాహన పెంపొందించుకుని. వారి నిండు జీవితాన్ని ప్రమాదాల బారిన పడకుండా రక్షించుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్. నగేష్ ,అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీ ప్రసన్న కుమార్, రవాణా శాఖ అధికారి వెంకటస్వామి. సంబంధిత పోలీస్, యంత్రాంగం పాల్గొన్నారు.

# భారత స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ కి ఘన నివాళి

**- ఈసీ నగర్ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి సభ**



**మేడ్చల్ జిల్లా** కాప్ర మండలం చర్లపల్లి ఈ సి నాగర్ లొ ప్రముఖ స్వాతంత్ర పోరాట యోధులు “ఆజాద్ హిందు ఫౌజ్” వ్యవస్థాపకులు సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి సందర్భంగా సంస్మరణ కార్యక్రమం ఈసీ నాగర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ వరప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈసీ నగర్ హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు బి శ్రావణ్ కుమార్, కార్యదర్శి ఎం జగ్గరాజు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్ సత్తిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ వర ప్రసాద్ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర పోరాటంలో గొప్ప కృషి చేశారని చెప్పారు. ఆనాడు గాంధీ తదితరులు సహాయం నిరాకరణ కారణం గా కాంగ్రెస్ ను వీడి విదేశాలకు పోయి అటు జర్మనీతోను ఇటు జపాన్తోనూ సంబంధాలు ఏర్పరచుకొని ఆజాద్ హింద్ ఫౌజ్ ను నిర్మించారని హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి ఎం జగరాజు మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ విదేశాల నుండి స్వాతంత్ర పోరాటాన్ని నడిపారని, ఆయన స్ఫూర్తితో యువత స్వాతంత్ర ఉద్యమంలో అగ్రభాగాన నిలిచారని తెలిపారు. వారు చేసిన పోరాటం, త్యాగాలు ఎన్నటికీ మరువలేనిది అని అన్నారు. వారు ఆశించిన సమాజం నేటికి ఏర్పడలేదని అటువంటి సమాజాన్ని నిర్మించడం కోసం మనందరం కృషి చేయాలని అన్నారు. ఇప్పటికీ ఆయన మరణం స్పష్టత లేదని వివరించారు. వెల్ఫేర్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి గుమ్మడి హరిప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీ అధ్యక్ష స్థానానికి గాంధీ ప్రతిపాదించిన పట్టాభి సీతారాం ని ఓడించి ఘన విజయం సాధించారని చెప్పారు. అతివాద భావాలు కలిగి ఉన్నప్పటికీ కాంగ్రెస్ క్రమశిక్షణకు కట్టుబడి అనేక పోరాటాలు చేశారని అన్నారు. పోరాట మార్గంలో స్వాతంత్రం తీసుకురావడం కోసం అవిరిళ కృషి చేశారని వివరించారు. సుభాష్ చంద్రబోస్ నేటి యువతకి ఒక బ్రాండ్ అని భారతదేశంతో పాటు ఇతర దేశాలైనటువంటి జపాన్, లండన్, జర్మనీ తదితదేశంలో కూడా సుభాష్ చంద్రబోస్ ని ఇప్పటికీ అభిమానించేవారు ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో హౌస్ బిల్డింగ్ అధ్యక్షులు బి శ్రావణ్ కుమార్, డైరెక్టర్ బిక్షపతి, సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్ సత్తిరెడ్డి, వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి మల్లేష్, సహాయ కార్యదర్శి శరత్, భాను కుమార్, ఎస్ లోకేశ్వరరావు, ఎస్ యాదయ్య, ఏ సత్యనారాయణ, లక్ష్మణరావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# రాణి కుముదిని దెవి జయంతి సందర్భంగా విగ్రహానికి నివాళు





**కూకట్ పల్లి జనవరి 23 (వాస్తవ తెలంగాణ)**
కూకట్ పల్లి రాందేవ్ రావ్ ఆసుపత్రిలో రాణి కుముదిని దెవి జయంతి సందర్భంగా శుక్రవారం వారి విగ్రహానికి పూలమాలలు వేసిన వాళ్ళు అర్పించారు. 1960 దశబ్దం లో హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కి మొదటి లేడీ మేయర్ , విద్యావేత్త, సంఘ సంస్కర్త, నిస్వార్ధ రాజకీయవేత్త,బహుముఖ ప్రజ్ఞశాలి, అట్టడిగిన వర్గాలకి, కుష్టు వ్యాధిగ్రస్తుల అశా దీపం, వారిని అక్కున చేర్చుని ఆశ్రయం కల్పించిన అపర ధన్వంత్రి, సమాజం లో వెలివేయబడిన, దీని లో మొదటగా రాందేవ్రావు హాస్పిటల్ లో రాణి కుముదిని దెవి చిత్ర పటానికి రాందేవ్ రావు హాస్పిటల్ ఎండీ డా' కమలాకర్ పూల మాల వేసారు, ఈ కార్యక్రమం లో డాక్టర్స్, నర్సెస్, అడ్మినిస్ట్రేషన్ ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొని వారు చేసిన కార్యక్రమాలు కొనియాడారు. శివనంద రెహబిలిటేషన్ హోమ్ లో మేడం యొక్క విగ్రహానికి రంతిదేవ్ రావు , మీరా రావు , విక్రందేవ్ , జ్యోతి రావు విజయలక్ష్మి ,పృథ్వీరెడ్డి , భారతి రెడ్డి ,విష్ణువర్ధన్ రెడ్డి ,అపర్ణ రావు ప్రశాంత్ రెడ్డి శివానంద రిహబిలిటేషన్ హోమ్ సి ఏ ఓ డా “ అనంత్ రెడ్డి పూల మాలతో వారి విగ్రహాన్ని అలంకరించారు. జస్టిస్ జగన్నాద్ రెడ్డి సతీమణి గార్లైనటువశీటి పరిమళ జగన్మోహన్ రెడ్డి పేరు మీద ఉచిత శివనంద ఫిజియో రిహబ్ సెంటర్ ప్రదీప్ చౌదరి ప్రారంభించారు. పరిమళ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటాన్ని జయరాం పింగళి , ఊర్మిళ పింగళి , గౌతమ్ పింగళి సురేఖ పింగళి , విద్యాసాగర్ రావు , దీపిక ఆవిష్కరించారు. రాణి కుముదిని దేవి స్కూల్ అండ్ కాలేజీ అఫ్ నర్సింగ్ లో కొత్తగా ప్రవేశించిన విద్యార్థిని విద్యార్థులచె ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో రాందేవ్ రావు హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డా “ కమలాకర్ , సి ఈ ఓ డా “ యోబు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# స్టార్ట్ ఎర్లీ - గో స్లోలి - రీచ్ సేఫ్లి నినాదాన్ని ప్రతి ఒక్కరు పాటించాలి - : సి పి. ఏం, రమేష్ ఐ పి ఎస్

**కూకట్ పల్లి జనవరి 23 (వాస్తవ తెలంగాణ)**
కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ‘అరైవ్ అలైవ్’ అవగాహన కార్యక్రమం శుక్రవారం ఐడీఎల్ / రంగదాముని చెరువు వద్ద కూకట్ పల్లి పోలీసుల ఆధ్వర్యంలో ‘అరైవ్ అలైవ్’ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఏం. రమేష్ ఐపీఎస్.ఈ సందర్భంగా మాట్లాడుతూ, జీవన విధానంలో మార్పులు, సరైన నిద్ర లేకపోవడం, తొందరగా వెళ్లాలనే ఆలోచనల వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. మానవ ప్రాణం ఎంతో అమూల్యమైనదని, దానిని కాపాడుకోవడం అలాగే తమపై ఆధారపడి ఉన్న కుటుంబాన్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు.“స్టార్ట్ ఎర్లీ -- గో స్లోలీ -- రీచ్ సేఫ్లీ” అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకొని సురక్షితంగా ప్రయాణం సాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాహనాలు నడుపుతూ హెల్మెట్ ధరించని వారికి బసంతి ఫౌండేషన్ ద్వారా హెల్మెట్లు పంపిణీ చేయగా, ఫౌండేషన్ ప్రతినిధులను సీపీ అభినందించారు. హెల్మెట్ ధరిస్తే జుట్టు రాలిపోతుందనే అపోహతో కొందరు హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్నారని, అయితే హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే ప్రాణాలకే తీవ్రమైన ప్రమాదం పొంచి ఉంటుందని ఆయన హెచ్చరించారు. విద్యార్థులు, యువత ఎక్కువగా రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ తరహా అవగాహన కార్యక్రమాలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ఐఏఎస్ కూకట్ పల్లి జోన్ డీసీపీ రీతి రాజ్ , కూకట్ పల్లి ట్రాఫిక్ డీసీపీ రంజన్ రత్నకుమార్, బాలానగర్ ఏ సి పి, పి. నరేష్ రెడ్డి కూకట్ పల్లి జి హెచ్ ఎం సి డిప్యూటీ కమిషనర్ గంగాధర్, బాలానగర్ ట్రాఫిక్ ఏసిపి గిరిప్రసాద్, కూకట్ పల్లి తాసిల్దార్ స్వామి, కూకట్ పల్లి డిపో మేనేజర్ హరి , కూకట్ పల్లి మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ బాబు, కూకట్ పల్లి ఎస్ హెచ్ ఓ సుబ్బారావు, కూకట్పల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తిమ్మప్ప పోలీస్ సిబ్బంది అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# 4 వ రోజు రిలే నిరహార దీక్షలో టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్



**వాస్తవ తెలంగాణ కంటోన్మెంట్** బోర్డు రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం కోసం ఢిల్లీ స్థాయిలో నా వంతు ప్రయత్నం చేస్తానని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, ఏఐసీసీ నాయకులు మధు యాష్కీ గౌడ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డును తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ కార్పోరేషన్ లో విలీనం చేయాలనే డిమాండ్ తో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మొదలుపెట్టిన నిరాహార దీక్షకు 4 వ రోజు శుక్రవారం టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, ఎఐసిసి నాయకులు మధు యాష్కి గౌడ్ దీక్షా శిబిరానికి వచ్చి తన సంఘీభావం తెలిపి శ్రీగణేష్ గారు కంటోన్మెంట్ ప్రాంతం కోసం చేస్తున్న నిరాహార దీక్షకు తన మద్దతు తెలిపారు. అనంతరం దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు విలీనం అనేది కంటోన్మెంట్ ప్రజల న్యాయమైన డిమాండ్ ఈ దీక్షకు నా పూర్తి సంఘీభావం, మద్దతు తెలియజేస్తున్నాను కంటోన్మెంట్ ప్రజల డిమాండ్ ను రాహుల్ గాంధీ గారి దృష్టికి తీసుకువెళ్తా మీ ఎమ్మెల్యే శ్రీగణేష్ ను వెంటబెట్టుకుని రాహుల్ గాంధీ గారిని, దేశవ్యాప్తంగా ఉన్న కంటోన్మెంట్ ప్రాంతాల యంపీలను కలుస్తాం పార్టీలకతీతంగా అన్ని ప్రాంతాల కంటోన్మెంట్ యంపీలతో రక్షణ శాఖ మంత్రి వర్యులను కలిసి రిప్రజెంటేషన్ అందజేస్తాం నామినేటెడ్ వ్యవస్థను రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేస్తే మీ ప్రాంతంలో కూడా అభివృద్ధి పరుగులు పెడుతుంది ఈ రిలే నిరహార దీక్షకు శుక్రవారం మధు యాష్కీ గౌడ్ తో పాటు టిపిసిసి మాజీ జనరల్ సెక్రటరీ బొల్లు కిషన్, జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు పిట్ల శ్రీధర్, అన్న నగర్ ఆటో యూనియన్ నాయకులు, రసూల్ పుర కస్తూర్బా స్కూల్ ఉపాధ్యాయులు, వికాస్ మంచ్, తాడు బందు ముస్లిం గ్రేవ్ యార్డ్ కమిటీ వారు మరియు నియోజకవర్గం లోని పలు కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తమ మద్దతును తెలిపి నిరాహార దీక్షలో పాల్గొన్నారు

# సేరినిటీ స్కూల్ లో వసంత పంచమి వేడుకలు. వేద పండితులు చే అక్షర అభ్యాసం

**- వసంత పంచమి వేడుకల్లో అడ్మిషన్ లో ప్రత్యేక రాయితీ.. నోముల వసంత,జంగిరెడ్డి**

**- ముఖ్య అతిథిగా ముప్పు శ్రీనివాస్ రెడ్డి.**










**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ వసంత పంచమి రోజు న చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తే.... వారికి విద్యాబుద్ధులు వికసించి.. భవిష్యత్ లో అమ్మ వారి కృప తో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని నాగారం, రాంపల్లి సెరినిటి పాఠశాల ల వ్యవస్థాపకులు నోముల వసంత తెలిపారు. ఈ ఉత్సవాలకు విశిష్ట అతిధి గా విచ్చేసిన నాగారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు అయిన ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వసంత పంచమి పుణ్య తిథి, శుభప్రదం అని సరస్వతి దేవి పూజ చేయటం, సరస్వతి దేవి మంత్రాలు చదవటం, చదువు కునే పిల్లలు తమ మనసు లోని కోరికలు అమ్మ వారికీ చెప్పు కుంటే అవితప్పకుండా నెరవేరతాయని తెలిపారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో అమ్మ వారి కృపాకటాక్షాలు అందరికి లంబించాలని అభిలషించారు. మాఘమాసంలో వచ్చే వసంత పంచమి వేడుకలు ను నాగారం సెరినిటి పాఠశాల రాణీరుద్రమ దేవి ప్రాంగణం లో ఘనంగా నిర్వహించారు. సుబ్రహ్మణ్యం పంతులు ఆధ్వర్యంలో ముగ్గురు వేదపండితుల మంత్రోచ్చారణ తో, తల్లిదండ్రుల సమక్షంలో చిన్నారులకు అక్షరాభ్యాసం మరియు వేద పండితుల ఆశీర్వచనం కన్నులపండుగ గా జరిగాయి. కరెస్పాండంట్ జంగిరెడ్డి మాట్లాడుతూ సాక్షాత్తు సరస్వతి మాత ఈ రోజే జన్మించనదని, అంత పవిత్రమైన ఈ రోజున అక్షరాభ్యాసం చాలా విశిష్టత కల్గి ఉండటం వలన చాలా మంది తల్లి దండ్రులు తమ పిల్లలకు, బాసర, వర్గల్, విజయవాడ లాంటి పుణ్య క్షేత్రాలలో చేయిస్తాం`నీ,అలా అంతదూరం వెళ్ళలేని వారికి అమ్మ వారి ఆశీస్సులు అందజేయాలనే ఉద్దేశ్యం తో ఈ కార్యక్రమం ను పెద్ద ఎత్తున నిర్వహించామని తెలిపారు. కార్యక్రమం ను విజయవంతం చేసిన ఉపాధ్యాయులను తల్లి దండ్రులను అభినందించారు.

# మహాజాతరకు నిరంతర విద్యుత్

**మూడు 33/11 కేవీ సబ్‌స్టేషన్ల నుంచి సరఫరా**
**ప్రమాదాల నివారణకు 11కేవీ, 33కేవీ లైన్లకు కవర్డ్ కండక్టర్స్**
**కార్పొరేట్ కార్యాలయం నుంచి పర్యవేక్షణ**
**విధుల్లో 350 మంది సిబ్బంది**



**ములుగు:** మేడారం జాతరలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ అందించేందుకు రూ.5కోట్ల నిధులతో ఎన్పీడీసీఎల్ యాజమాన్యం ఏర్పాట్లు పూర్తిచేసింది. ఈనెల 28నుంచి జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో జాతర పరసరాల్లో ఎటు చూసినా విద్యుత్ కాంతులు జిగేల్ అంటున్నాయి. జాతరను సక్సెస్ చేసేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి ఐదు రోజులు నిర్విరామంగా విధులు నిర్వహించేందు కు సిద్ధమవుతున్నాయి. విద్యుత్ అంతరాయాలు ఏర్పడితే సత్వరమే పునరుద్ధరించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు.పర్యవేక్షణకు 50 బృందాలుజాతర పరిసరాల్లో ఎలాంటి అంతరాయలు లేకుండా ముందస్తుగా నివారించడంతోపాటు అనుకోకుండా అంతరా యం ఏర్పడితే సత్వరమే పునరుద్ధరణ చర్యలు చేపట్టేందు కు 50 బృందాలను సిద్ధం చేశారు. జాతర పరిధిలో 193 ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయగా, కొత్తగా నార్లాపూర్‌లో రూ.2.50 కోట్లతో 33/11కేవీ సబ్‌స్టేషన్‌ను నిర్మించారు. వీటి ని రన్ చేసేందుకు ఆపరేషన్, ప్రాజెక్టు డైరెక్టర్ల ఆధ్వర్యంలో ఇద్దరు సీజీఎంలు, ఏడుగురు డీఈలు, 20 మంది ఏడీఈ లు, 150మంది ఇంజనీర్లు, మెంటెనెన్స్ సిబ్బంది కలిపి 350 మంది వరకు విధుల్లో నిమగ్నం కాబోతున్నట్లు ఎన్పీడీసీఎల్ యాజమాన్యం వెల్లడించింది. నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లకు ఒక బృందం చొప్పున(ఏఈ, ముగ్గురు ఆపరేషన్ సిబ్బంది) పర్యవేక్షించనుంది. 33 కేవీ లైన్స్ పర్యవేక్షణకు తాడ్వాయి, పస్రా, గోవిందరావుపేట, చెల్పూర్, ఏటూరునాగా రం, కమలాపూర్, ములుగు సబ్‌స్టేషన్ల పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నా మని, ఇవే ప్రాంతాల్లోని ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్ల వద్ద విద్యుత్ సరఫరా పర్యవేక్షించేందుకు 20 మంది ఇంజనీర్లు, ఆపరేషన్ సిబ్బందిని ప్రత్యేకంగా ఏర్పాటు చేశామ న్నారు. అత్యవసర పనుల కోసం సామగ్రిని తరలించేందు కు 30 వాహనాలను కేటాయిం చారు.విద్యుత్ వోల్టేజీ, ఫీడర్ లోడ్, అంతరా యాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు హనుమకొండలోని ఎన్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్కాడా ద్వారా పర్యవేక్షించనున్నారు. దీనికోసం ఇప్పటికే మేడారంలోని రెండు 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో రియల్ టైం ఫీడం మేనేజింగ్ సిస్టం(ఆర్‌టీఎఫ్ఎంఎస్)ను ఏర్పాటు చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ చేస్తలేమని డీజీపీ చెప్పాలి




**హైదరాబాద్** :రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పడానికి, చేయడానికి ఏమీ లేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలను ప్రజలు తరిమికొడుతున్నారని తెలిపారు. బీఆస్ బలపరిచిన అభ్యర్థు లు సర్పంచ్‌లుగా గెలిచారని పేర్కొన్నారు. నేను చనిపోయే పరిస్థితి వచ్చిందం టూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. మున్సిపల్ ఎన్నిలక ముందు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు.ఫోన్ ట్యాపింగ్ చేస్తలేమని డీజీపీ చెప్పాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. డిపార్ట్?మెంట్ చేసే పనులకు ప్రభుత్వానికి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. హామీలు అమలు చేయలేక.. పోలీసులతోనే ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని తెలిపారు. పోలీసులతోనే నామినేషన్లు వేయిస్తున్నారని పేర్కన్నారు. జడ్చర్లలో కాంగ్రెస్ నాయకుడు ఎస్సై గల్లా పట్టుకున్నాడని తెలిపారు. పోలీసులను కొడుతుంటే ప్రజాస్వామ్యం ఎక్కడుందని ప్రశ్నించారు. నిజాయితీగా పనిచేసే పోలీసులను లూప్‌లైన్‌లో పెడుతున్నారని అన్నారు.జీవితాలు త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఇప్పుడు తెలంగాణ ద్రోహులు ఆ వ్యవస్థలను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రులు ఓయూ, అశోక్ నగర్ వెళ్లి మాట్లాడే పరిస్థితి లేదని అన్నారు. హైదరాబాద్‌లో మహిళలకు రక్షణ లేదన్నారు. అరాచక శక్తులు రాష్ట్రాన్ని ఏలుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయి బీఆరస్‌ను బద్నాం చేస్తున్నాయని విమర్శించారు.

# ఫోన్ ట్యాపింగ్ నేరం కాదు సంచలన వ్యాఖ్యలు చేసిన ఆర్‌స్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్** :తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు మరోసారి చర్చనీయాంశంగా మారింది. తాజాగా బీఆర్‌స్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విచారణకు హాజరైన నేపథ్యంలో.. ఆ పార్టీ నేత ప్రవీణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. ఫోన్ ట్యాపింగ్ అనేది నేరం కాదని.. అది చట్టబద్ధమైన ప్రక్రియేనని ఆయన పేర్కొనడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది.ఆర్‌స్ ప్రవీణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు.మీడియాతో మాట్లాడిన ప్రవీణ్ కుమార్.. ఫోన్ ట్యాపింగ్ వ్యవస్థపై తనదైన విశ్లేషణ చేశారు. దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం పోలీసులు రహస్యంగా ట్యాపింగ్ చేస్తారని.. ఇది స్వాతంత్ర్యం రాకముందు నుండే చట్టబద్ధంగా ఉందనే విషయాన్ని గుర్తు చేశారు. దేశ రక్షణ కోసం ట్యాపింగ్ చేయవచ్చని ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ చెప్పిన వీడియోని కూడా మీడియా చూపించారు.గతంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ట్యాపింగ్ తప్పు కాదని అన్నారని.. మరి ఇప్పుడు ఆయనను ఎందుకు విచారించడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి.. ప్రజల దృష్టిని మళ్లించడానికి ఈ కేసును వాడుకుంటోందని ఆయన ఆరోపించారు.గత ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలు, వ్యాపారవేత్తలు.. ప్రజల ఫోన్లను అక్రమంగా ట్యాపింగ్ చేశారనే ఆరోపణలతో ఈ కేసు నమోదైంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విచారణ బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. ఇప్పటికే పలువురు పోలీసు ఉన్నతాధికారులను అరెస్ట్ చేయగా.. రాజకీయ నాయకుల విచారణ కొనసాగుతోంది. ఇటీవల మాజీ మంత్రి హరీష్ రావు కూడా విచారణకు హాజరయ్యారు. ఈ కేసులో డేటా ధ్వంసం చేయడం, నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తుల సంభాషణలు వినడం వంటి అంశాలపై అధికారులు లోతైన దర్యాప్తు చేస్తున్నారు.ఇది పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైన కేసు అని బీఆరస్ నేతలు విమర్శిస్తున్నారు. రిటైర్ కావడానికి సిద్ధంగా ఉన్న అధికారులను విచారణ బృందంలో చేర్చి.. తమను కావాలనే ఇబ్బందులకు గురిచేస్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు. అధికారులు ముఖ్యమంత్రి డైరెక్షన్‌లో కాకుండా చట్టబద్ధంగా పనిచేయాలని ఆయన సూచించారు. తమను వేధించే అధికారులను భవిష్యత్తులో వదిలిపెట్టే ప్రసక్తే లేదని.. వారు ఎక్కడున్నా పట్టుకొస్తామని హెచ్చరించారు. మొత్తానికి.. విచారణ వేగవంతం కావడంతో తెలంగాణ రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొంది.

# చిన్న క్లూతో భద్రాచలం సబ్ రిజిస్ట్రార్‌ను అరెస్ట్ చేసిన ఏసీబీ అధికారులు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:** అవినీతి అధికారుల గుట్టురట్టు చేసేందుకు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) తన నిఘాను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా భద్రాచలం సబ్ రిజిస్ట్రార్ షేక్ ఖదీర్‌ను ఏసీబీ అధికారులు గురువారం అరెస్ట్ చేశారు. గత కొంతకాలంగా ఆయనపై వస్తున్న అవినీతి ఆరోపణలు నిజమని ప్రాథమిక విచారణలో తేలడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.షేక్ ఖదీర్ గతంలో బూర్గంపాడు సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిం చారు. ఆ సమయంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని.. ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం ఎక్కువగా ఉందనే ఫిర్యాదులు అందాయి. దీనిపై స్పందించిన ఏసీబీ బృందం 2025 జూన్ నెలలో బూర్గంపాడు కార్యాలయంపై ఆకస్మిక దాడులు నిర్వహించింది. అప్పట్లో దొరికిన ఆధారాలతో ఖదీర్ బ్యాంక్ ఖాతాలపై అధికారులు నిఘా పెట్టారు.తదుపరి విచారణలో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఖదీర్ తన సొంత ఖాతాకే కాకుండా.. కార్యాలయంలోని ఇతర సిబ్బంది... ప్రైవేట్ వ్యక్తుల బ్యాంక్ ఖాతాల ద్వారా కూడా లంచం సొమ్మును బదిలీ చేయించుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ వై. రమేశ్ ధృవీకరించారు. బ్యాంక్ స్టేట్‌మెంట్లను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత.. ఈ నగదు బదిలీలన్నీ అక్రమంగా సంపాదించినవేనని నిర్ధారణ కావడంతో భద్రాచలం ఐటీడీఏ ఆవరణలోని ప్రస్తుత కార్యాలయంలోనే ఆయనను అదుపులోకి తీసుకున్నారు.రిజిస్ట్రేషన్ల విభాగంలో పారదర్శకత తీసుకురావడానికి ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. కొందరు అధికారులు అక్రమ మార్గాలను అనుసరిస్తున్నారని ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా పని కోసం లంచం డిమాండ్ చేస్తే వెనుకాడకుండా ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. ఇందుకోసం అవినీతి నిరోధక శాఖ కేటాయించిన 1064 అనే టోల్ ఫ్రీ నంబర్?ను సంప్రదించవచ్చని తెలిపారు.

# సింగరేణిలో తగ్గుతున్న బొగ్గు ఉత్పత్తి, అమ్మకాలు - అదే కారణమా



**సింగరేణి** :సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి, అమ్మకాలు క్రమంగా తగ్గుతున్నాయి. కొత్త మైన్స్(గనులు) రాకపోవడం, పాత గనుల్లో పురోగతి లేకపోవడంతో సంస్థ అధోముఖంలో పయనిస్తోంది. సింగరేణి బొగ్గు విక్రయాలకు సంబంధించిన ధరలు అధికంగా ఉన్నాయని ఇప్పటికే 20 పరిశ్రమలు ఈ సంస్థ నుంచి కొనుగోళ్లను మానేశాయి.ప్రస్తుతం పవర్ ప్లాంట్లకు బొగ్గు అమ్మకాలే సింగరేణికి కీలకంగా మారాయి. ఈ ప్లాంట్ల యాజమాన్యాలూ అధిక ధరల కారణంగా తప్పుకోవాలని చూస్తున్నట్లుగా సమాచారం. సింగరేణి బొగ్గు విక్రయ ధరలు అధికంగా ఉన్నందువల్ల తమపై అదనపు భారం పడుతోందని జెన్?కో తాజాగా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించింది. ఈ కారణంగానే తమ ప్లాంట్లలో విద్యుదుత్పత్తి వ్యయం అధికంగా ఉందని తెలంగాణ రాష్ట్ర విద్యుత్? నియంత్రణ మండలి (ఈఆర్?సీ)కి సమర్పించిన నివేదికలోనూ స్పష్టం చేసింది.తగ్గిన అమ్మకాలు : 2021-22 సంవత్సరంలో 65.53 మిలియన్? టన్నుల (ఎంటీ) బొగ్గును సింగరేణి రవాణా చేయగా 2024-25లో అది 65.23 మిలియన్ టన్నులకు తగ్గింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో గత ఏప్రిల్? నుంచి డిసెంబరు వరకు 9 నెలల్లో 51.47 ఎంటీల ఉత్పత్తి, అమ్మకాలు సాధించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ 43.73 ఎంటీలే ఉత్పత్తి చేసి 44.17 ఎంటీల అమ్మకాలను నమోదుచేసింది. గతేడాది ఇదే 9 నెలలతో పోల్చినట్లయితే ఉత్పత్తి 6.69 శాతం, అమ్మకాలు 4.35 శాతం తగ్గాయి.కోల్ ఇండియాతో పోలిస్తే సింగరేణి టన్ను విక్రయ ధర కొన్ని గ్రేడ్?లలో 100 శాతం వరకూ అధికంగా ఉంటోంది. ఎక్కువ ధరలు చెల్లిస్తున్నా నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడం లేదని సింగరేణికి జెన్?కో లేఖ రాసింది. నాణ్యత లేని బొగ్గు కారణంగా ప్లాంట్లలో విద్యుదుత్పత్తి తగ్గుతుందని, దాంతో పాటు కాలుష్యం అధికంగా వెలువడుతోందని జెన్‌కో ఇంజినీర్లు ఈనాడు-ఈటీవీ భారత్‌కు చెప్పారు.జెన్‌కో సైతం ఫిర్యాదు : జాతీయ విద్యుదుత్పత్తి సంస్థ (ఎన్టీపీసీ) కూడా సింగరేణి బొగ్గు ధర అధికంగా ఉందని, కోల్ ఇండియా లేదా మహానది కోల్‌ఫీల్డ్స్ నుంచి తమకు సరఫరా చేసే అవకాశాలను పరిశీలించాలని కేంద్ర బొగ్గు శాఖను కోరినట్లుగా విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇటీవల దిల్లీలో ఈ శాఖ నిర్వహించిన జాతీయ బొగ్గు ఉత్పత్తి సంస్థల సమావేశంలో సింగరేణి పనితీరు, నాసిరకం బొగ్గు ఉత్పత్తి, అధిక ధరలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లుగా ఓ అధికారి 'ఈనాడు'కు చెప్పారు.తగ్గిన డిమాండ్ ఉత్పత్తి : సౌర, పవన, జల విద్యుదుత్పత్తి క్రమంగా పెరిగి బొగ్గుకు డిమాండ్ పడిపోతోంది. సింగరేణి బొగ్గు ధరలు అధికం గా ఉంటున్నాయని పరిశ్రమలు అనాశక్తి చూపుతున్న ట్లుగా తెలుస్తోంది. దీంతో బొగ్గు ధరలు కొంత తగ్గించి సంస్థ ఇబ్బందు లు ఎదుర్కుంటోంది. 2023-24లో సంస్థ 6.90 కోట్ల టన్నుల బొగ్గును రవాణా చేయగా, మరుసటి ఏడాది 38 లక్షల తగ్గి టర్నోవర్ పడిపోయింది.కార్మికులు పూర్తి స్థాయిలో పని చేయకపోవడం వల్ల కూడా ఉత్పత్తి తగ్గడానికి మరో కారణంగా తెలుస్తోంది. ఉదాహరణకు 2018-19లో ఒక ఉద్యోగి పని చేసే రోజువారీ షిఫ్ట్‌లో సగటున 6.23 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయగా, 2024-25లో అది 5.41 టన్నులకు పడిపోయింది.

# బీసీ మహిళ నాడు ఎస్టీ కోటాలో ఎంపీటీసీ , నేడు సర్పంచ్‌గా ఎన్నిక.




**టేక్మాల్ :** అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక, సామాజిక, రాజకీయంగా సమన్యాయం జరగాలనే సదుద్దేశంతో భారత రాజ్యాంగం రిజర్వేషన్లను కల్పించింది. అలాంటి రిజర్వేషన్ ఫలాలు అర్హులైన వారు వినియోగించుకుని లబ్ధిపొందుతుంటే..అనర్హులు కొందరు అక్రమ మార్గంలో రిజర్వేషన్లను కొల్లగొడుతున్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్టీలకు కేటాయించిన స్థానంలో బీసీ వర్గానికి చెందిన ఓ మహిళ పోటీ చేసి సర్పంచ్‌గా గెలుపొందడమే ఇందుకు నిదర్శనం. మెదక్ జిల్లా టేక్మాల్ మండలం వెంకటాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ఎస్టీలకు కేటాయించబడింది.అయితే ఆ స్థానంలో బీసీ మహిళ ఎస్టీ సర్టిఫికెట్?తో ఎన్నికల బరిలో నిలిచి గెలుపొందింది. దీంతో అసలైన సామాజిక వర్గానికి అన్యాయం జరిగిందంటూ అందోల్ నియోజకవర్గం బంజారా సేవాలాల్ సంఘం ప్రధాన కార్యదర్శి ముడావత్ శ్రీనివాస్ సాక్ష్యాలతో సహా అధికారులకు ఫిర్యాదు చేశారు. సమాచార హక్కు చట్టం ద్వారా రాంబాయి చదువుకున్న పాఠశాల నుంచి తీసుకున్న సమాచారంతో బీసీ కులానికి చెందినట్లుగా గుర్తించి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. గత 15 సంవత్సరాల క్రితం పాపన్నపేట మండలం కుర్తివాడ గ్రామానికి చెందిన రాంబాయి (బీసీ) వెంకటాపూర్ గ్రామం ఎస్టీ సామాజిక వర్గం ఎరుకల కుటుంబానికి చెందిన వ్యక్తిని ప్రేమ వివాహం చేసుకున్నారు. గత ఎంపీటీసీ ఎన్నికల్లో ఎల్లంపల్లి స్థానం ఎస్టీ మహిళకు కేటాయించారు.వెంకటాపూర్ గ్రామం ఎల్లంపల్లి ఎంపీటీసీ పరిధిలోకి వస్తుంది. అయితే ఈ స్థానంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేయడానికి సిద్ధమయ్యారు. దీంతో రాంబాయి భర్త ఎస్టీ కావడంతో తన భార్యకు సైతం ఎస్టీ కులం సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసి 2017 సెప్టెంబర్ 8వ తేదీన సర్టిఫికెట్?ను తీసుకున్నారు. అక్రమంగా తీసుకున్న కులం సర్టిఫికెట్?తో ఎంపీటీసీగా పోటీ చేసి గెలుపొందారని ఆరోపించారు. అలాగే ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ ఎస్టీ మహిళకు రిజర్వేషన్ కేటాయించబడింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసు ఒక టీవీ సీరియల్ లా ఉంది



**హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ సాగుతున్న తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. ఈ విచారణ అంతా ఒక ముగింపు లేని టీవీ సీరియల్?లా సాగుతోందని ఆయన ఎద్దేవా చేశారు. కరీంనగర్?లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేసు విషయంలో కేవలం నాటకాలు ఆడుతోందని, అసలైన నిందితులను పట్టుకోవడంలో వెనకాడుతోందని విమర్శించారు. తప్పు చేసిన వారిని శిక్షించాలనే పట్టుదల ప్రభుత్వానికి లేదని ఆయన ఆరోపించారు.ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి కేటీఆర్ పాత్రపై సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. సిరిసిల్ల కేంద్రంగా అక్రమంగా ఫోన్లు ట్యాప్ చేయించారని, ఆయన చేసిన పనుల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని మండిపడ్డారు. దొంగే దొంగ అన్నట్లుగా కేటీఆర్ వ్యవహారం ఉందని ఎద్దేవా చేశారు. దేశ భద్రత కోసం చేసే ట్యాపింగ్?కు, తెలంగాణలో జరిగిన అక్రమ ట్యాపింగ్?కు అస్సలు సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో మావోయిస్టుల పేరు చెప్పి హీరోయిన్లు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, చివరకు జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని సంజయ్ ఆరోపించారు. సిట్ విచారణలో సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, వారికి ప్రభుత్వం స్వేచ్ఛనివ్వడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకే ఇప్పటివరకు ఒక్క రాజకీయ నాయకుడిని కూడా అరెస్ట్ చేయలేకపోయారని విమర్శించారు.ఒకవేళ ఇప్పుడు తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఉండి ఉంటే, ఫోన్ ట్యాపింగ్‌కు బాధ్యులైన కేసీఆర్ కుటుంబ సభ్యులపై కచ్చితంగా కఠిన చర్యలు తీసుకునేవాళ్లమని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. తప్పు చేసిన నాయకులను, అధికారులను వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం విచారణ పేరుతో కాలయాపన చేయకుండా, బాధితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ కార్యాలయంగా టీ హబ్ 3రి కార్యాలయాలు తరలింపు



**హైదరాబాద్** :తెలంగాణ ప్రభుత్వం అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను సొంత బిల్డింగుల్లోకి మార్చాలని ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని.. పొదుపు చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రైవేటు బిల్డింగుల్లో ప్రభుత్వ కార్యాలయాలు ఉండటం వల్ల వాటికి భారీ మొత్తంలో అద్దెలు చెల్లించాల్సి వస్తోంది. ఇలా అద్దెల రూపంలో వృథా అవుతున్న ప్రజాధనాన్ని ఆదా చేయాలంటూ హైదరాబాద్ నగరంలోని చీఫ్ ఇంజినీర్ (ఆర్ అండ్ బీ) సమర్పించిన నివేదిక ఆధారంగా సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది.ఈక్రమంలోనే జీహెచ్‌ఎంసీ పరిధిలో ప్రైవేటు భవనాల్లో ఉన్న 39 ఆఫీసులను ప్రభుత్వ బిల్డింగుల్లోకి తరలించాలంటూ సీఎస్ రామకృష్ణారావు తాజాగా ఆదేశాలు జారీ చేశారు. ఈ జాబితాలో ఐటీ, పర్యావరణం, రవాణా, రెవెన్యూ, అటవీ, యువజన సర్వీసులు, పౌర సరఫరాల శాఖ, ఆర్థిక శాఖ, మైనారిటీ వెల్ఫేర్ వంటి కార్యాలయాలు ఉన్నాయి. వీటిని అద్దె భవనాల నుంచి ప్రభుత్వ భవనాల్లోకి మారుస్తున్నారు.ఇదిలా ఉంటే.. బైరామల్‌గూడ, బోవరంపేట, హయత్‌నగర్ ప్రాంతాల్లోని విద్యుత్ శాఖ ఆఫీసులతో పాటుగా.. రామచంద్రాపురంలోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జోనల్ ఆఫీస్, ల్యాబ్‌లను. ఎర్రమంజిల్?లోని పాత ఆరండ్‌బీ ఆఫీసు బిల్డింగ్, మొజాంజాహి మార్కెట్‌లోని తుల్జా గూడా కాంప్లెక్స్‌లోకి మారుస్తున్నారు. వీటితో పాటు బర్కత్‌పురాలో ఉన్న తెలంగాణ ఎండోమెంట్స్ ట్రిబ్యునల్ ఆఫీసును కూడా. కూడా మొజాంజాహి మార్కెట్, హౌసింగ్ బోర్డు కాంప్లెక్స్‌లో కేటాయించిన భవనంలోకి మార్చనున్నారు. ప్రైవేటు భవనాల నుంచి ఖాళీ చేయిస్తున్న ప్రభుత్వ ఆఫీసుల్లో ఎక్కువ శాతం కార్యాలయాలను.. తెలంగాణ హౌసింగ్ బోర్డుకు చెందిన ఖాళీ భవనాల్లో సర్దుబాటు చేస్తున్నారు. వీటితో పాటు.. ఆర్థిక శాఖ పరిధిలోకి వచ్చే.. ఆర్థిక అసిస్టెంట్ పెన్షన్ పేమెంట్ ఆఫీసుల అడ్రస్‌లు కూడా మారనున్నాయి.ప్రస్తుతం మోతీగల్లీ, నారాయణగూడ, తార్నాక, చాంద్రాయణగుట్ట వంటి వేర్వేరు ప్రాంతాల్లో అద్దె భవనాల్లో ఉన్న పెన్షన్ పేమెంట్ ఆఫీసులన్నింటినీ.. నాంపల్లి ప్రాంతానికి మార్చనున్నారు. ఈ ఏరియాలోని గాంధీ భవన్ పక్కన ఉన్న 'గృహకల్ప' కాంప్లెక్స్‌లోకి ఈ పెన్షన్ పేమెంట్ కార్యాలయాలను తరలించనున్నారు. వీటితో పాటు మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన నాంపల్లిలో ఉన్న కార్యాలయాన్ని బషీర్‌బాగ్, షక్కర్ భవన్ బిల్డింగ్‌లోకి మారుస్తున్నారు.

# మునుగోడులో టెన్షన్ టెన్షన్



**హైదరాబాద్ :** యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గంలో టెన్షన్ వాతావరం నెలకొంది. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెప్పిన టైమింగ్స్ మేరకే మద్యం దుకాణాలు నడుపాలని వైన్ షాప్ యజమానులు, ఎక్సైజ్ అధికారులతో రాజగోపాల్ రెడ్డి అనుచరులు వాగ్వాదానికి దిగారు. సంస్థాన్ నారాయణపురం, మునుగోడు, చండూర్ మండల కేంద్రాల్లో వైన్స్ షాప్స్ ముందు కాంగ్రెస్ నాయకులు ఆందోళనకు దిగారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి ఆదేశాల మేరకు మధ్యాహ్నం ఒకటి తర్వాతనే వైన్సులు తెరవాలని మద్యం దుకాణాల యజమానులను కాంగ్రెస్ నాయకులు బెదిరిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. కాగా, మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ఎన్‌ఫోర్స్‌మెంట్స్, ఎక్సైజ్ శాఖ అధికారులు దిమ్మతిరిగే షాక్ ఇచ్చారు. సంస్థాన్ నారాయణపూర్‌లో రాజగోపాల్ రెడ్డి అనుచరులు మూసివేసిన వైన్ షాపులను అధికారులు శుక్రవారం దగ్గరుండి తెరిపించారు. ఎక్సైజ్ శాఖ అధికారుల పహారాలో ఉదయం నుండి మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి.

# శాంట్నర్ కెప్టెన్ ఇన్నింగ్స్..టీమిండియా ముందు 209 పరుగుల భారీ లక్ష్యం



రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ స్టేడియంలో పరుగుల వరద పారింది. టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నిర్ణయం మొదట్లో సరిగ్గానే అనిపించినా, కివీస్ ఓపెనర్లు డెవాన్ కాన్వే (19), టిమ్ సైఫర్ట్ (24) మెరుపు ఆరంభాన్ని ఇచ్చారు. కేవలం 3.2 ఓవర్లలోనే 43 పరుగులు జోడించి భారత బౌలర్లపై విరుచుకుపడ్డారు. అయితే హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి ఈ ఇద్దరినీ త్వరగానే అవుట్ చేసి భారత్?ను రేసులోకి తెచ్చారు. తర్వాత క్రీజులోకి వచ్చిన రచిన్ రవీంద్ర (44) ఇన్నింగ్స్?ను నిలబెట్టాడు. 26 బంతుల్లో 4 సిక్సర్లు, 2 ఫోర్లతో స్కోరు బోర్డును పరిగెత్తించాడు. గ్లెన్ ఫిలిప్స్ (19), డారిల్ మిచెల్ (18) కూడా కీలక పరుగులు జోడించారు. మధ్యలో కుల్దీప్ యాదవ్ తన స్పిన్ మాయాజాలంతో రచిన్ రవీంద్ర, గ్లెన్ ఫిలిప్స్ వికెట్లు తీసి కివీస్?ను కట్టడి చేసే ప్రయత్నం చేశాడు. కానీ చివర్లో కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (46 నాటౌట్) క్రీజులో పాతుకుపోయి సిక్సర్లు, ఫోర్లతో భారత బౌలర్ల పని పట్టాడు. అతనికి తోడుగా జాకరీ ఫౌల్క్స్ చివర్లో విలువైన పరుగులు జోడించడంతో న్యూజిలాండ్ స్కోరు 200 మార్కును దాటింది.భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు తీయగా.. హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా తలో వికెట్ దక్కించుకున్నారు. అర్ష్?దీప్ సింగ్ తన కోటా ఓవర్లలో భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. ఇప్పుడు 209 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించాలంటే భారత బ్యాటర్లు అసాధారణ ఇన్నింగ్స్ ఆడాల్సి ఉంటుంది. ముఖ్యంగా అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ నుంచి మెరుపులు ఆశిస్తున్నారు ఫ్యాన్స్.


# ఓరేయ్ ఆజామూ నక్కతోక తొక్కినవ్ పో




పాకిస్తాన్‌స్టార్ ప్లేయర్ బాబర్ అజామ్ బీబీఎల్ ప్రయాణం నిరాశగా ముగిసింది. అయితే, సిడ్నీ సిక్సర్స్ తరఫున అత్యధిక పారితోషికం పొందిన విదేశీ ఆటగాడిగా నిలిచాడు. అయితే, అతని పేలవమైన ప్రదర్శన (202 పరుగులు, తక్కువ స్ట్రైక్ రేట్) ఉన్నా.. ఒక్కో పరుగుకు దాదాపు లక్షల్లో సంపాదించాడు.పాకిస్తాన్ మాజీ కెప్టెన్ బాబర్ అజామ్ బిగ్ బాష్ లీగ్‌లో అత్యంత ఖరీదైన విదేశీ ఆటగాడిగా సిడ్నీ సిక్సర్స్‌లో చేరిన సంగతి తెలిసిందే. అయితే, బాబర్ తనకు లభించిన జీతానికి సమానమైన ప్రదర్శన ఇవ్వలేకపోయాడు. దీని కారణంగా, బాబర్ ఈ లీగ్‌లో చాలా అవమానాన్ని చవిచూడాల్సి వచ్చింది.: పాకిస్తాన్ మాజీ కెప్టెన్ బాబర్ అజామ్ బిగ్ బాష్ లీగ్‌లో అత్యంత ఖరీదైన విదేశీ ఆటగాడిగా సిడ్నీ సిక్సర్స్‌లో చేరిన సంగతి తెలిసిందే. అయితే, బాబర్ తనకు లభించిన జీతానికి సమానమైన ప్రదర్శన ఇవ్వలేకపోయాడు. దీని కారణంగా, బాబర్ ఈ లీగ్‌లో చాలా అవమానాన్ని చవిచూడాల్సి వచ్చింది.బిగ్ బాష్ లీగ్‌లో తొలిసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న బాబర్ చాలా పేలవమైన ప్రదర్శనతో నిరా. బాబర్ ప్రతి పరుగు సాధించడానికి ఇబ్బంది పడాల్సి వచ్చింది. పేలవమైన ఫామ్, జాతీయ జట్టులో చేరడం కారణంగా, బాబర్ సీజన్ మధ్యలో లీగ్ నుంచి నిష్క్రమించాడు. ఫలితంగా, బాబర్ చేసిన ప్రతి పరుగుకు సిడ్నీ సిక్సర్స్ లక్షలాది రూపాయలు చెల్లించాల్సి వచ్చింది.బిగ్ బాష్ లీగ్‌లో తొలిసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న బాబర్ చాలా పేలవమైన ప్రదర్శనతో నిరా. బాబర్ ప్రతి పరుగు సాధించడానికి ఇబ్బంది పడాల్సి వచ్చింది. పేలవమైన ఫామ్, జాతీయ జట్టులో చేరడం కారణంగా, బాబర్ సీజన్ మధ్యలో లీగ్ నుంచి నిష్క్రమించాడు. ఫలితంగా, బాబర్ చేసిన ప్రతి పరుగుకు సిడ్నీ సిక్సర్స్ లక్షలాది రూపాయలు చెల్లించాల్సి వచ్చింది.మీడియా నివేదికల ప్రకారం, బాబర్ ఆజం సిడ్నీ సిక్సర్స్ ఫ్రాంచైజీ ద్వారా ప్లాటినం కాంట్రాక్టుపై సంతకం చేశాడు. దీని ప్రకారం, బాబర్ దాదాపు 2.35 కోట్ల భారతీయ రూపాయల జీతం పొందుతాడు. దీదీూ చరిత్రలో ఒక విదేశీ ఆటగాడికి ఇచ్చిన అతిపెద్ద ప్యాకేజీ ఇది.మీడియా నివేదికల ప్రకారం, బాబర్ ఆజం సిడ్నీ సిక్సర్స్ ఫ్రాంచైజీ ద్వారా ప్లాటినం కాంట్రాక్టుపై సంతకం చేశాడు. దీని ప్రకారం, బాబర్ దాదాపు 2.35 కోట్ల భారతీయ రూపాయల జీతం పొందుతాడు. దీదీూ చరిత్రలో ఒక విదేశీ ఆటగాడికి ఇచ్చిన అతిపెద్ద ప్యాకేజీ ఇది.

బాబర్ ఆజం సిడ్నీ సిక్సర్స్ తరఫున 11 మ్యాచ్‌లు ఆడి మొత్తం 202 పరుగులు చేశాడు. అతని సగటు 22.44, స్ట్రైక్ రేట్ 103.06గా ఉంది. ఇందులో రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే, అన్ని మ్యాచ్?లలో అతని నెమ్మదిగా బ్యాటింగ్ చేయడం చాలా విమర్శలకు దారితీసింది. బాబర్ నెమ్మదిగా బ్యాటింగ్ చేయడం జట్టును ఒత్తిడిలోకి నెట్టింది.బాబర్ ఆజం సిడ్నీ సిక్సర్స్ తరఫున 11 మ్యాచ్?లు ఆడి మొత్తం 202 పరుగులు చేశాడు. అతని సగటు 22.44, స్ట్రైక్ రేట్ 103.06గా ఉంది. ఇందులో రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే, అన్ని మ్యాచ్?లలో అతని నెమ్మదిగా బ్యాటింగ్ చేయడం చాలా విమర్శలకు దారితీసింది. బాబర్ నెమ్మదిగా బ్యాటింగ్ చేయడం ఇది మాత్రమే కాదు, కొన్ని మ్యాచ్?లలో, బాబర్ ముందుగానే వికెట్లు పారేసుకున్నాడు. అలాగే, తన నెమ్మదిగా బ్యాటింగ్?తో జట్టుపై ఒత్తిడి పెంచాడు. ఇవన్నీ ఉన్నప్పటికీ, బాబర్?కు ప్రతి పరుగుకు దాదాపు రూ. 1.26–1.27 లక్షల జీతం లభిస్తుంది.ఇది మాత్రమే కాదు, కొన్ని మ్యాచ్‌లలో, బాబర్ ముందుగానే వికెట్లు పారేసుకున్నాడు. అలాగే, తన నెమ్మదిగా బ్యాటింగ్‌తో జట్టుపై ఒత్తిడి పెంచాడు. ఇవన్నీ ఉన్నప్పటికీ, బాబర్‌కు ప్రతి పరుగుకు దాదాపు రూ. 1.26–1.27 లక్షల జీతం లభిస్తుంది.దీదీూ లో చాలా విమర్శలకు గురైన బాబర్, తన స్ట్రైక్ రేట్ కారణంగా చర్చనీయాంశంగా మారాడు. ఇది మాత్రమే కాదు, స్టీవ్ స్మిత్ స్ట్రైక్ ఇవ్వడానికి నిరాకరించడం కూడా వివాదాన్ని సృష్టించింది. వీటన్నిటి మధ్య, సీజన్ మధ్యలో జట్టును విడిచిపెట్టిన బాబర్‌కు దీదీూ తదుపరి ఎడిషన్?లో ఆడే అవకాశం లభించకపోవచ్చు.దీదీూ లో చాలా విమర్శలకు గురైన బాబర్, తన స్ట్రైక్ రేట్ కారణంగా చర్చనీయాంశంగా మారాడు. ఇది మాత్రమే కాదు, స్టీవ్ స్మిత్ స్ట్రైక్ ఇవ్వడానికి నిరాకరించడం కూడా వివాదాన్ని సృష్టించింది. వీటన్నిటి మధ్య, సీజన్ మధ్యలో జట్టును విడిచిపెట్టిన బాబర్?కు దీదీూ తదుపరి ఎడిషన్‌లో ఆడే అవకాశం లభించకపోవచ్చు.

# పాకిస్తాన్ టీంతో మ్యాచ్ వివాదంలో ఇద్దరు టీమిండియా దిగ్గజాలు




గత ఏడాది కాలంగా భారత్, పాకిస్తాన్ మధ్య సంబంధాలు ఎంతగా దిగజారాయో తెలిసిందే. రాజకీయ, సైనిక సంఘర్షణ క్రీడలను కూడా ప్రభావితం చేసింది. ఈ మేరకు ఐసీసీ లేదా ఏసీసీ టోర్నమెంట్లలో ఆడుతున్నాయి. అయితే, ఈ రెండు జట్ల మధ్య "నో హ్యాండ్‌షేక్' వివాదం కొనసాగుతోంది. వీటన్నిటి మధ్య భారత మాజీ ఆల్ రౌండర్లు ఇర్ఫాన్ పఠాన్, స్టువర్ట్ బిన్నీ ఒక మ్యాచ్ తర్వాత పాకిస్తాన్ ఆటగాళ్లతో కరచాలనం చేసి, కౌగిలించుకోవడంతో వివాదం చెలరేగింది.పాకిస్తాన్ చేతిలో తొలి ఓటమి.సౌదీ అరేబియాలోని జెడ్డాలో జరిగిన ప్రపంచ క్రికెట్ ఉత్సవంలో, భారత వర్సెస్ పాకిస్తాన్ మాజీ ఆటగాళ్లతో కూడిన జట్లు పాల్గొన్నాయి. జనవరి 22వ తేదీ గురువారం భారత్, పాకిస్తాన్ మధ్య ఒక మ్యాచ్ జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్, షోయబ్ మాలిక్, ఇమ్రాన్ నజీర్ ల తుఫాన్ బ్యాటింగ్ కారణంగా 4 ఓవర్లలో 56 పరుగులు చేసింది.సూర్య, బుమ్రా కాదు.. టీ20 ప్రపంచ కప్?లో టీమిండియా ట్రంప్ కార్డ్దీనికి ప్రతిస్పందనగా, భారత కెప్టెన్ ఇర్ఫాన్ పఠాన్, స్టువర్ట్ బిన్నీ బ్యాటింగ్?కు దిగారు. కానీ, వీరిద్దరు నాలుగు ఓవర్లలో 51 పరుగులు మాత్రమే చేయగలిగారు. పఠాన్ ఒక్కడే 49 పరుగులు చేశాడు. బిన్నీ తన ఖాతా తెరవలేకపోయాడు. అందువలన పాకిస్తాన్ ఐదు పరుగుల తేడాతో మ్యాచ్‌ను గెలుచుకుంది. అయితే, ఆ తర్వాత జరిగినది మ్యాచ్ ఫలితం కంటే ఎక్కువ దృష్టిని ఆకర్షించింది. మ్యాచ్ ముగిసిన వెంటనే ఇర్ఫాన్ పఠాన్, బిన్నీ షోయబ్ మాలిక్ తో కరచాలనం చేసి అతనిని కౌగిలించుకున్నారు. ఆ తర్వాత, భారత, పాకిస్తాన్ జట్ల ఆటగాళ్లందరూ కరచాలనం చేసుకున్నారు. ఇది చాలా సంవత్సరాలుగా ఆచారం. అయితే గత సంవత్సరం జరిగిన ఈవెంట్ల తర్వాత భారత, పాకిస్తాన్ ఆటగాళ్ళు కరచాలనం చేయడం ఇదే మొదటిసారి. దీని ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పాకిస్తాన్ వినియోగదారులు ఇర్ఫాన్ ను ట్రోల్ చేశారు.ఆసియా కప్ తో మొదలైన ట్రెండ్.నిజానికి, గత ఏడాది ఏప్రిల్‌లో పహల్గామ్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడి, ఆ తర్వాత మే నెలలో జరిగిన భారత్–పాకిస్తాన్ సైనిక వివాదం ఇప్పటికే దెబ్బతిన్న సంబంధాలను మరింత దిగజార్చాయి. ఈ ప్రభావం రెండు దేశాల మధ్య క్రికెట్ మ్యాచ్‌లపై కూడా పడింది. సైనిక వివాదం జరిగిన కొన్ని వారాల తర్వాత, ఇంగ్లాండ్‌లో జరిగిన మాజీ ఆటగాళ్ల టోర్నమెంట్‌లో భారత్–పాకిస్తాన్ మ్యాచ్‌ను రద్దు చేయాల్సి వచ్చింది. హర్భజన్ సింగ్, యువరాజ్ సింగ్ వంటి మాజీ భారత ఆటగాళ్ళు ఈ మ్యాచ్‌లో పాల్గొన్నందుకు తీవ్ర విమర్శలు ఎదుర్కొని, ఆ తర్వాత మ్యాచ్‌ను బహిష్కరించారు.తదనంతరం, ఆసియా కప్ టీ20లో భారత్–పాకిస్తాన్ మ్యాచ్ జరిగింది. కానీ ఉద్రిక్తతలు ఎక్కువగా ఉన్నాయి. భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సహా మొత్తం జట్టు టాస్ సమయంతోపాటు మ్యాచ్ తర్వాత పాకిస్తాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయడానికి నిరాకరించింది. టోర్నమెంట్‌లోని మూడు మ్యాచ్‌లలో కూడా ఇదే పరిస్థితి కొనసాగింది. ఆ తర్వాత, మహిళల ప్రపంచ కప్?లో, భారత్–పాకిస్తాన్ మ్యాచ్ సమయంలో క్రీడాకారులు కరచాలనం చేయడానికి నిరాకరించారు. అయితే ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నమెంట్‌లో కూడా ఇలాంటి సంఘటనలు కనిపించాయి.

# ప్రతి నెలా మీ చేతికి రూ.9250 ఒక్కసారి పెట్టుబడితో అద్భుత ఆదాయం




మీ దగ్గర ఉన్న డబ్బును బ్యాంకులో దాచుకుంటున్నారా.. అంతకంటే రెట్టింపు ప్రయోజనం ఇచ్చే అద్భుతమైన మార్గం ఒకటి ఉంది.. ఒక్కసారి ఇన్వెస్ట్ చేస్తే చాలు.. ప్రతి నెలా మీ అకౌంట్?లో రూ. 9,250 జమ అవుతాయి. కేంద్ర ప్రభుత్వ భరోసాతో, రూపాయి కూడా నష్టం లేకుండా నెలవారీ ఆదాయం పొందే ఈ పోస్ట్ ఆఫీస్ పథకం గురించి ఇప్పుడు తెలుసుకుందాం.ప్రతి నెలా మీ చేతికి రూ.9250.. ఒక్కసారి పెట్టుబడితో అద్భుత ఆదాయం.. ఈ పోస్టాఫీస్ పథకం గురించి నేటి కాలంలో పెట్టుబడి పెట్టేటప్పుడు భద్రతతో పాటు స్థిరమైన ఆదాయం లభించాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ముఖ్యంగా పదవీ విరమణ చేసిన వారు, గృహిణులు తమ వద్ద ఉన్న డబ్బును సురక్షితంగా ఉంచి, దాని ద్వారా నెలవారీ ఖర్చులకు డబ్బు రావాలని ఆశిస్తారు. అలాంటి వారి కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అద్భుతమైన పథకమే పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్?కమ్ స్కీమ్.నెలకు రూ. 9,250 ఎలా వస్తుంది?ప్రస్తుతం ఈ పథకంపై ప్రభుత్వం 7.4శాతం వడ్డీని అందిస్తోంది. భార్యాభర్తలు లేదా ముగ్గురు పెద్దలు కలిసి జాయింట్ అకౌంట్ తెరవవచ్చు. ఈ ఖాతాలో గరిష్టంగా రూ.15 లక్షలు డిపాజిట్ చేయవచ్చు. రూ.15 లక్షల పెట్టుబడిపై ఏడాదికి రూ.1,11,000 వడ్డీ వస్తుంది. దీనిని 12 నెలలకు విభజిస్తే, ప్రతి నెలా మీ చేతికి రూ. 9,250 ఆదాయం లభిస్తుంది. ఒకే వ్యక్తి ఖాతా తెరిస్తే గరిష్టంగా రూ.9 లక్షలు డిపాజిట్ చేయవచ్చు. దీని ద్వారా నెలకు రూ. 5,550 ఆదాయం వడ్డీ రూపంలో అందుతుందిపథకం యొక్క ముఖ్య ఫీచర్లుసురక్షితమైన పెట్టుబడి: ఇది కేంద్ర ప్రభుత్వ హామీతో నడిచే పథకం కాబట్టి మీ అసలు సొమ్ముకు ఎటువంటి రిస్క్ ఉండదు.రూ.5వేల పెట్టుబడితో నెలకు రూ.80వేల ఆదాయం..ఈ బిజినెస్ గురించి.కాల పరిమితి: ఈ పథకం కాలపరిమితి 5 ఏళ్లు. మెచ్యూరిటీ తర్వాత మీరు కోరుకుంటే దీన్ని పునరుద్ధరించుకోవచ్చు.ఎవరు చేరవచ్చు?: 18 ఏళ్లు పైబడిన భారతీయ పౌరులు ఎవరైనా ఈ ఖాతా తెరవవచ్చు. పిల్లల పేరు మీద కూడా తల్లిదండ్రులు పెట్టుబడి పెట్టవచ్చు.బదిలీ సౌకర్యం: మీరు మీ ఖాతాను దేశంలోని ఏ పోస్టాఫీసుకైనా సులభంగా బదిలీ చేసుకోవచ్చు.ముందస్తు విత్‌డ్రాపై నిబంధనలుఒకవేళ మీకు అత్యవసరమై మెచ్యూరిటీ కంటే ముందే డబ్బు తీసుకోవాలనుకుంటే కొన్ని షరతులు వర్తిస్తాయి.ఖాతా తెరిచిన ఏడాది లోపు డబ్బు విత్?డ్రా చేయడానికి వీలుండదు.1 నుండి 3 ఏళ్లలోపు విత్?డ్రా చేస్తే అసలు మొత్తంలో 2శాతం జరిమానాగా కోత విధిస్తారు.3 నుండి 5 ఏళ్లలోపు విత్?డ్రా చేస్తే 1శాతంబ జరిమానా చెల్లించాల్సి ఉంటుందిమార్కెట్ ఒడిదుడుకులతో సంబంధం లేకుండా పెన్షనర్లు, గృహిణులు తమ పొదుపు మొత్తాన్ని స్థిరమైన నెలవారీ ఆదాయంగా మార్చుకోవడానికి ఇది ఒక గొప్ప మార్గం. మీ దగ్గర ఉన్న నగదును బ్యాంకు సేవింగ్స్ ఖాతాలో ఉంచి తక్కువ వడ్డీ పొందడం కంటేఇలాంటి ప్రభుత్వ పథకాల్లో ఇన్వెస్ట్ చేయడం తెలివైన నిర్ణయం.

# ఇల్లు కొనాలనుకుంటున్న వారికి షాకింగ్ న్యూస్



నగరాల్లో ఉద్యోగాలు చేస్తూ ఎప్పటికైనా ఒక సొంత ఇల్లు నిర్మించుకోవాలని లేదా కొనుగోలు చేయాలని చాలా మంది ఆశపడుతూ ఉంటారు. అందుకే తగ్గట్లు తమ ఖర్చులు తగ్గించుకుంటూ రూపాయి రూపాయి పొదుపు చేసుకుంటూ ఉంటారు. అయితే ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు వారి పొదుపుకు ఏ మాత్రం సంబంధం లేకుండా పోతుంది. తాజా నివేదికల ప్రకారం కొన్ని నగరాల్లో ఇల్లు కొనడం అనేది మధ్యతరగతి వారికి ఒక కలలానే మిగిలిపోయే అవకాశం ఉందనే షాకింగ్ నిజాలు వెలుగులోకి వస్తున్నాయి.మన దేశంలోని ప్రధాన నగరాల్లో ఇల్లు కొనడం అంతకంతకూ ఖరీదైనదిగా మారుతోంది. ప్రాప్‌టెక్ కంపెనీ స్క్వేర్ యార్డ్స్ కొత్త నివేదిక ప్రకారం.. దేశంలోని టాప్ ఐదు మెట్రోలలో కొత్త 3దీఎఖ ఫ్లాట్ సగటు ధర ఇప్పుడు దాదాపు రూ.2.7 కోట్లకు చేరుకుంది. నివేదిక ప్రకారం ఒక వ్యక్తి వార్షిక ఆదాయం దాదాపు రూ.20.3 లక్షలు ఉంటే 3దీఎఖ కొనడానికి వారి మొత్తం ఆదాయంలో దాదాపు 12 సంవత్సరాలు పడుతుంది. ఆశ్చర్యకరంగా భారతదేశంలోని అగ్రశ్రేణి 1 శాతం సంపాదకుల సగటు ఆదాయం (సంవత్సరానికి దాదాపు రూ.20.2 మిలియన్లు) కూడా అదే స్థాయిలో ఉంది. దీని అర్థం ధనవంతులు కూడా పెద్ద ఇంటిని కొనడం కష్టమని నివేదిక చెబుతోంది. వారి పరిస్థితే అలా ఉంటే ఇక సాధారణ ఉద్యోగులు, మధ్యతరగతి వారి పరిస్థితి ఏంటో ఆలోచించుకోవచ్చు.గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్లకు డిమాండ్ పెరిగింది. ఇంటి నుండి పని చేసే ధోరణి, మారుతున్న కుటుంబ అవసరాలు, ఎక్కువ స్థలం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిర్మించడం దీనికి కారణం. అయితే పెరుగుతున్న భూమి ధరలు, నిర్మాణ వ్యయాలు, పెరుగుతున్న ప్రీమియం ప్రాజెక్టుల సంఖ్య సగటు వ్యక్తికి అందనంత దూరంలో ధరలను పెంచాయి.11 శాతం ఇళ్లు మాత్రమే అందుబాటులోకొత్త గృహ ప్రారంభాల్లో కేవలం 11 శాతం మాత్రమే సరసమైన విభాగంలోకి వస్తాయని నివేదిక పేర్కొంది. మిగిలిన 89 శాతం జువీ× భారాలు ప్రజల ఆదాయాల కంటే చాలా ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ఉన్నాయి. దాదాపు 41 శాతం మార్కెట్లు కొనుగోలుదారులపై తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి.

# ఆ పథకానికి ప్రత్యేకంగా రూ.18 వేల కోట్ల కేటాయింపులు




ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్ 2026ను ప్రవేశ పెట్టనున్న విషయం తెలిసిందే. ఏ రంగానికి ఎన్ని నిధులు కేటాయిస్తారు, పన్ను స్లాబులు మారుస్తారా రక్షణ బడ్జెట్ ఎంత రైల్వే బడ్జెట్ ఎంత ఉండొచ్చు.. ఇలా పలు రకాల ఊహాగానాలు బడ్జెట్ ప్రకటనకు ముందు సర్వసాధారణం. ఈ సారి కూడా అలాంటి పరిస్థితే నెలకొంది. బడ్జెట్ కంటే ముందు ఆర్థిక నిపుణులు పలు అంచనాలు వేస్తున్నారు. ఈ క్రమంలోనే =వఋఎజూవం ఐఱఅర్‌తీఱఎబ్‌ఱశీఅ ూవవఙశీతీ ూఎష్ట్రవఎవ(=ఱూూ) కోసం వార్షిక బడ్జెట్?ను ప్రభుత్వం సుమారు రూ.18,000 కోట్లకు పెంచుతుందని భావిస్తున్నారు. 2021లో ప్రారంభించబడిన ఈ పథకం దేశ విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా, సరసమైనదిగా, లాభదాయకంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది.నివేదికల ప్రకారం.. ఈ సంవత్సరం =ఱూూ కోసం విద్యుత్ మంత్రిత్వ శాఖ సుమారు రూ.18,000 కోట్లు ప్రతిపాదించింది. దీనిని ప్రభుత్వం పరిశీలిస్తోంది. స్మార్ట్ మీటర్ల విస్తరణ వేగంగా అభివృద్ధి చెందుతోంది, ప్రతి నెలా సుమారు 150,000 స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ వేగాన్ని కొనసాగించడానికి మరిన్ని నిధులు అవసరం. మార్చి 31తో ముగిసిన ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (ఖీ26)లో ఈ పథకానికి సుమారు రూ.16,000 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. విద్యుత్ పంపిణీ కంపెనీలు ఇప్పటికీ ఒత్తిడిలో ఉన్న సమయంలో ఈ ప్రతిపాదిత పెరుగుదల వచ్చింది. అనేక ప్రభుత్వ సంస్కరణలు ఉన్నప్పటికీ, అవి సమిష్టిగా 7 ట్రిలియన్లకు పైగా అప్పులను కలిగి ఉన్నాయి. ఈ సంస్కరణలలో 2015లో ప్రారంభించబడిన ఉజ్వల్ డిస్కామ్ అస్యూరెన్స్ యోజన (ఉదయ్), విద్యుత్ పంపిణీకి మరింత పోటీని తీసుకురావడం, డిస్కామ్?లకు కఠినమైన ఆపరేటింగ్ నియమాలను సెట్ చేయడం, వినియోగదారులకు మరిన్ని ఎంపికలను అందించడం లక్ష్యంగా పెట్టుకున్న ప్రతిపాదిత విద్యుత్ సవరణ బిల్లు 2025 ఉన్నాయి.రకాలు=ఱూూ రెండు భాగాలను కలిగి ఉంటుంది. ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు, సిస్టమ్ మీటర్లను వ్యవస్థాపించడానికి ఆర్థిక సహాయం, విద్యుత్ పంపిణీ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, ఆధునీకరించడం. ఈ పథకం మొత్తం ఖర్చులో కేంద్ర ప్రభుత్వం రూ.97,000 కోట్లకు పైగా ఖర్చు చేస్తుందని అంచనా.

# హీరోయిన్ సంచలన వ్యాఖ్యలు!




సాధారణంగా ఎవరైనా తమ తల్లిదండ్రులనే అత్యంత ఎక్కువగా ప్రేమిస్తామని చెబుతారు. కానీ ఈ హీరోయిన్ మాత్రం “నేను ఒక వ్యక్తిని ఎంతగా ప్రేమించానో.. అంతగా నా కన్నవారిని కూడా ప్రేమించలేదు” అని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచింది. అసలు ఆమె అంతగా ఇష్టపడిన ఆ వ్యక్తి ఎవరు? ఆ హీరోయిన్ జీవితంలో దాగి ఉన్న ఆ ఎమోషనల్ బాండింగ్ ఏంటి?వరుస విజయాలతో జోరు.ఎన్నో విభిన్నమైన పాత్రలు పోషించి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి సంయుక్త మీనన్. ఈ సంక్రాంతికి శర్వానంద్ హీరోగా వచ్చిన ‘నారీ నారీ నడుమ మురారి’ తో ఆమె ఖాతాలో మరో ఘన విజయం చేరింది. చాలా కాలం తర్వాత దక్కిన ఈ సక్సెస్ సంయుక్త కెరీర్?కు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటూ ఆమె దూసుకుపోతోంది.సంయుక్త తెలుగు ప్రేక్షకులకు పవన్ కళ్యాణ్ నటించిన ‘భీమ్లా నాయక్’ సినిమాతో పరిచయమైంది. ఆ సినిమాలో రానా భార్యగా ఆమె పోషించిన పాత్రకు మంచి మార్కులు పడ్డాయి. ఆరంభంలో ఆమెను కొందరు ‘జూనియర్ సమంత’ అని కూడా పిలిచేవారు. ఆ తర్వాత ‘విరూపాక్ష’, ‘సార్’ వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద విజయం సాధించినప్పటికీ, ఆమెకు ఆశించిన స్థాయిలో పెద్ద ఆఫర్లు రాలేదు. మధ్యలో బాలకృష్ణ నటించిన ‘అఖండ 2’ లో కనిపించినా, అది ఆమెకు వ్యక్తిగతంగా పెద్ద బ్రేక్ ఇవ్వలేకపోయింది. ఇలాంటి తరుణంలో ‘నారీ నారీ నడుమ మురారి’ విజయం ఆమెకు మళ్ళీ అవకాశాల తలుపులు తెరిచింది.ప్రేమపై సంయుక్త స్పందన.ఇటీవల ఒక ఇంటర్వ్యూలో సంయుక్తకు ప్రేమ గురించి ఒక ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది. “మీరు ప్రేమను నమ్ముతారా?” అని అడగ్గా, ఏ మాత్రం తడబడకుండా “అవును” అని సమాధానం ఇచ్చింది. ఆ తర్వాత “మీ జీవితంలో మీరు అత్యంత ఎక్కువగా ప్రేమించిన వ్యక్తి ఎవరు?” అని ప్రశ్నించగా, ఆమె తన తాతయ్య గురించి చెప్పుకొచ్చింది.తాతయ్యే నా సర్వస్వం..తన జీవితంలో తాతయ్యకు చాలా ప్రత్యేక స్థానం ఉందని సంయుక్త ఎమోషనల్ అయ్యింది. తల్లిదండ్రుల కంటే కూడా తాతయ్యనే ఎక్కువగా ప్రేమించానని ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చిన్నప్పటి నుండి ఆయన సంరక్షణలో అనుబంధం కారణంగానే సంయుక్త ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.ఈ మాటలు విన్న నెటిజన్లు ఆమెలోని సున్నితమైన మనస్తత్వాన్ని అభినందిస్తున్నారు. సినిమా విజయాలతో పాటు వ్యక్తిగత విషయాలతోనూ సంయుక్త వార్తల్లో నిలుస్తోంది. ‘నారీ నారీ నడుమ మురారి’ విజయంతో మళ్ళీ ఫామ్ లోకి వచ్చిన ఈ హీరోయిన్ కి భవిష్యత్తులో టాలీవుడ్ లో ఎలాంటి భారీ అవకాశాలు వస్తాయో వేచి చూడాలి

# వాళ్లు నన్ను మోసం చేశారు



టాలీవుడ్ యంగ్ హీరో శర్వానంద్ ఎట్టకేలకు హిట్ కొట్టాడు. గతకొంతకాలంగా సరైన హిట్ లేక సతమతం అవుతున్న శర్వా.. రీసెంట్ గా హిట్ కొట్టాడు నారీ నారీ నడుమ మురారి సినిమాతో హిట్ అందుకున్నాడు. సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదలైన ఈ సినిమా హిట్ టాక్ తెచ్చుకుంది. యంగ్ డైరెక్టర్ రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రం నవ్వులు, ఎమోషన్స్ తో ఆకట్టుకునే ఫ్యామిలీ డ్రామాగా వచ్చిన పర్ఫెక్ట్ ఫెస్టివల్ మూవీ నారీ నారీ నడుమ మురారి. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్?తో కలిసి ఎకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్?పై రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రంలో సంయుక్త, సాక్షి వైద్య మహిళా కథానాయికలుగా నటించారు. ఈ సినిమా కు రోజు రోజుకు థియేటర్స్ పెరుగుతున్నాయి.ఈ సినిమా సక్సెస్ తో ఆనందంలో తేలిపోతున్నాడు హీరో శర్వానంద్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో శర్వానంద్ మాట్లాడుతూ.. ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా తనకు, నిర్మాత అనిల్ సుంకర మధ్య విభేదాలు, ఆరోపణలు ఉన్నాయంటూ జరుగుతున్న ప్రచారం పై క్లారిటీ . ఆ వార్తల్లో నిజం లేదని శర్వానంద్ అన్నారు. తమ మధ్య గొడవలు ఉన్నాయన్నది వాస్తవం కాదని, ఒకవేళ గొడవలు ఉంటే ఐదు నిమిషాల్లోనే ఫోన్ పెట్టేసుకుంటామని, కానీ తాము తరచుగా తెలిపారు. తనకు సోదరుడితో సమానమని, ఆయన జోలికి తామెవర మూ వెళ్లమని, ఆయన బ్యానర్? పట్ల తమకు భయం, గౌరవం రెండూ ఉన్నాయని శర్వానంద్ అన్నారు. అలాగే గత ఆరేళ్లుగా తనకు సరైన హిట్ లేదని, ఈ పరిస్థితిలో తాము అనేక విధాలుగా నష్టపోయామని ఆయన పరోక్షంగా పేర్కొన్నారు. గతంలో తాను చాలా మంది నిర్మాతలకు సహాయం చేశానని, అయితే వారు తిరిగి మోసం చేశారని, కష్టాల్లో ఉన్నప్పుడు పక్కన నిలబడలేదని శర్వానంద్ గుర్తు చేసుకున్నారు. ఈ తాను ఇతరులను నమ్మడానికి భయపడుతున్నానని, ఒక రకమైన తెలియని అయోమయంలోకి వచ్చానని చెప్పారు. అయితే, అనిల్ సుంకర విషయంలో తనకు అలాంటి అనుమానాలు లేవని, అతనిపై పూర్తి నమ్మకం ఉందని స్పష్టం చేశారు. మనిషిని నమ్మలేకపోతే బ్రతకడం వ్యర్థమని శర్వా అన్నాడు. చిన్న చిన్న విషయాల్లో మోసపోవడానికి సిద్ధమేనని, కానీ నమ్మక ద్రోహం చేస్తే మాత్రం ఊరుకునేది లేదని శర్వానంద్ గట్టి హెచ్చరిక చేశారు. ఎన్ని రోజులు మోసపోతామని, ఇప్పుడు ఎవరైనా మోసం చేస్తే గట్టిగా ఎదుర్కొంటామని చెప్పుకొచ్చాడు శర్వానంద్.

# అతడు కెమెరా కోసమే పుట్టాడు నాకు ఇష్టమైన హీరో.. త్రివిక్రమ్ ప్రశంసలు



టాలీవుడ్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆయన రూపొందించిన చిత్రాలకు తెలుగులో ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఉంది. ప్రస్తుతం విక్టరీ వెంకటేశ్ ప్రధాన పాత్రలో త్రివిక్రమ్ ఓ సినిమా తెరకెక్కిస్తున్నారు. ఇదిలా ఉంటే.. గతంలో ఆయన చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. జూనియర్ ఎన్.టి.ఆర్. ప్రతిభ, అంకితభావం, వ్యక్తిత్వంపై ప్రశంసలు కురిపించారు.”అరవింద సమేత” చిత్రానికి మొదలు, మధ్యం, చివర అన్నీ నందమూరి తారక రామారావే అని ఆయన పేర్కొన్నారు. ప్రతీ తరంలోనూ ఇంత బలమైన నటుడిని చూడటం చాలా అరుదని త్రివిక్రమ్ అన్నారు. నటనకి సంబంధించి జూనియర్ ఎన్.టి.ఆర్. ఒక టార్చ్ బేరర్ అని అభివర్ణించారు. ఎలాంటి కఠినమైన సన్నివేశమైనా, క్లిష్టమైన భావోద్వేగానైనా ఆయన తక్కువ సమయంలో అద్భుతంగా పలికించగలరని వివరించారు.అరవింద సమేత చిత్రంలోని ఒక సన్నివేశాన్ని ఉదాహరణగా చూపిస్తూ, తండ్రి పక్కన కూర్చుని ఎమోట్ చేయాల్సిన కార్ లోపల సన్నివేశాన్ని జూనియర్ ఎన్.టి.ఆర్. కేవలం 10-15 నిమిషాల్లోనే పూర్తి చేశారని, అందుకు ఒక ఆఫ్ డే గానీ, ఒక రోజు గానీ అదనంగా తీసుకోలేదని త్రివిక్రమ్ తెలిపారు. దీనికి రామ్-లక్ష్మణ్ మాస్టర్లే సాక్ష్యమని, నటనకి సంబంధించి జూనియర్ ఎన్.టి.ఆర్. ఒక టార్చ్ బేరర్ అని అభివర్ణించారు. ఎలాంటి కఠినమైన సన్నివేశమైనా,వారు ఆ షాట్ పూర్తయిన తర్వాతే బయలుదేరి చెన్నైకి వెళ్లారని ఆయన గుర్తుచేసుకున్నారు. ఆ క్షణంలో పాత్రలో పూర్తిగా లీనమైపోవడం జూనియర్ ఎన్.టి.ఆర్. గొప్ప లక్షణమని, అలాంటి వ్యక్తులు చాలా తక్కువ మంది ఉంటారని దర్శకుడు అన్నారు. తన తాతగారి పేరు నిలబెట్టడమే కాకుండా, దాన్ని మ్యాచ్ చేసేంత సత్తా ఉన్న నటుడు ఎన్.టి.ఆర్. అని, ఆయన తనకు అత్యంత ఇష్టమైన హీరో అని త్రివిక్రమ్ వివరించారు.సమయపాలన, క్రమశిక్షణ, నిజాయితీ, ముక్కుసూటిగా ఉండటం, అనవసరమైన విషయాల్లో జోక్యం చేసుకోకపోవడం, అవసరమైన విషయాన్ని కూలంకషంగా సాధించడం వంటి అద్భుతమైన లక్షణాలు జూనియర్ ఎన్.టి.ఆర్.లో ఉన్నాయని త్రివిక్రమ్ ప్రశంసించారు. రామ్-లక్ష్మణ్ మాస్టర్లు జూనియర్ ఎన్.టి.ఆర్.ను “కెమెరా కోసం పుట్టాడు” అని తరచుగా చెబుతారని, ఆయన కెమెరా ముందు నటిస్తుంటే మిగిలిన వారందరూ తెలియకుండానే పక్కకు జరుగుతారని పేర్కొన్నారు.

# బాక్సాఫీస్ వద్ద బాలయ్య ‘తాండవం’.. వరుసగా 6 ప్రాజెక్టులకు ఓకే చెప్పిన నటసింహం




‘అఖండ’ వంటి భారీ విజయం తర్వాత ఆయన రూటే మారిపోయింది. కేవలం రొడ్డకొట్టుడు మాస్ సినిమాలు మాత్రమే కాకుండా, కంటెంట్ ఉన్న వైవిధ్యమైన కథలకు ఓకే చెబుతూ వరుస హిట్లు అందుకుంటున్నారు. గతేడాది మొదట్లో ‘డాకు మహారాజ్’గా అలరించి, చివర్లో ‘అఖండ 2’తో థియేటర్లలో శివతాండవం చేయించారు. అయితే ఇప్పుడు అసలు సిసలైన వార్త ఏంటంటే.. ఈ నటసింహం ఏకంగా అరడజను మంది అగ్ర దర్శకులను లైన్లో పెట్టారు. ఆ సినిమాలు ఏంటి ఎవరెవరి దర్శకత్వంలో ఇవి రాబోతున్నాయిగోపీచంద్ మలినేనితో క్రేజీ కాంబో.‘అఖండ 2’ తర్వాత బాలకృష్ణ తన తదుపరి చిత్రాన్ని గోపీచంద్ మలినేని దర్శకత్వంలో చేయబోతున్నారు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన ‘వీరసింహారెడ్డి’ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. ఇప్పుడు మళ్లీ అదే మ్యాజిక్ రిపీట్ చేయడానికి వీరు సిద్ధమయ్యారు. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ సినిమా, సోషల్ ఎలిమెంట్స్ తో కూడిన పక్కా మాస్ స్టోరీతో తెరకెక్కనుంది. ఇప్పటికే పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది.అనిల్ రావిపూడి క్రిష్‌లతో ..‘భగవంత్ కేసరి’లో బాలయ్యను ఒక కొత్త కోణంలో చూపించిన అనిల్ రావిపూడి, మరోసారి ఆయన కోసం ఒక పవర్ ఫుల్ పాత్రను సిద్ధం చేశారు. సాహు గారపాటి నిర్మించబోతున్న ఈ ప్రాజెక్ట్ పై భారీ అంచనాలు ఉన్నాయి. బాలకృష్ణ డ్రీమ్ ప్రాజెక్ట్ ‘ఆదిత్య 369’కు సీక్వెల్‌గా రాబోతున్న ‘ఆదిత్య 999 మాక్స్’ బాధ్యతలను క్రిష్ చేపట్టబోతున్నారు. సైన్స్ ఫిక్షన్ కథాంశంతో సాగే ఈ సినిమా త్వరలోనే పట్టాలెక్కనుంది.దర్శకుడు కొరటాల శివ, ఎన్టీఆర్‌తో ‘దేవర 2’ చేయకముందే బాలయ్యతో ఒక భారీ మాస్ సినిమా చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ఇది నందమూరి అభిమానులకు ఒక పెద్ద సర్ ప్రైజ్ అని చెప్పాలి. అలాగే ‘డాకు మహారాజ్’తో హిట్ ఇచ్చిన బాబీ కొల్లితో కూడా బాలయ్య మరో సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీనిని సితార ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై నాగవంశీ నిర్మించబోతున్నారు.దిల్ రాజు బ్యానర్‌లో తొలిసారి..ఎందరో కొత్త నిర్మాతలకు లైఫ్ ఇచ్చిన బాలయ్య, ఇప్పటివరకు అగ్ర నిర్మాత దిల్ రాజు బ్యానర్‌లో నటించలేదు. తాజాగా ఈ లోటు తీరబోతోంది. దిల్ రాజు నిర్మాణంలో ఒక కొత్త దర్శకుడితో బాలయ్య సినిమా చేయబోతున్నట్లు సమాచారం. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఈ లైనప్ చూస్తుంటే రాబోయే రెండేళ్లు బాక్సాఫీస్ వద్ద నందమూరి నామస్మరణే వినిపించేలా ఉంది.

# ఏం కళ్లు రా బాబు చూస్తూనే ఉండిపోవచ్చు



మలయాళ ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ సినిమాల స్పీడ్ తగ్గించిందా.? అంటే అవును అనే సమాధానమే వినిపిస్తుంది. ఒకప్పుడు వరుస విజయాలతో ఆకట్టుకున్న ఈ చిన్నది.. ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ప్రేమమ్ సినిమాతో టీనేజ్ లోనే సినీప్రయాణం స్టార్ట్ చేసిన ఈ వయ్యారి..ఏం కళ్లు రా బాబు..! చూస్తూనే ఉండిపోవచ్చు..!! అనుపమ మెరుపులు మలయాళ ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ సినిమాల స్పీడ్ తగ్గించిందా.? అంటే అవును అనే సమాధానమే వినిపిస్తుంది. ఒకప్పుడు వరుస విజయాలతో ఆకట్టుకున్న ఈ చిన్నది.. ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ప్రేమమ్ సినిమాతో టీనేజ్ లోనే సినీప్రయాణం స్టార్ట్ చేసిన ఈ వయ్యారి.. అఆ, శతమానం భవతి సినిమాలతో తెలుగు సినీరంగంలోఅడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే అందం, అభినయంతో కట్టిపడేసిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత బ్యాక్ టూ బ్యాక్ అవకాశాలు అందుకుంటూ తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకుంది. ఇప్పుడు తెలుగు, మలయాళంలో వరుస సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంటుంది ఈ వయ్యారి. లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో పాటు కమర్షియల్ సినిమాల్లోనూ నటిస్తూ ఆకట్టుకుంటుంది. ఇటీవలే డ్రాగెన్, పరదా, కిష్కింధపురి, జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ వంటి చిత్రాలతో అలరించింది..చివరిగా తమిళ్ లో బైసన్ సినిమాతో మరో హిట్టు ఖాతాలో వేసుకుంది. చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ విక్రమ్ బైసన్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. ఈ చిత్రానికి తెలుగులో మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలా ఉంటే.. తాజాగా అనుపమ సోషల్ మీడియాలో షేర్ చేసిన లేటేస్ట్ క్రేజీ ఫోటోస్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.సింపుల్ డ్రెస్ లో ఉంగరాల జుట్టుతో కవ్విస్తోంది ఈ ముద్దుగుమ్మ. కంటెంట్ ప్రాధాన్యత చూస్తూ.. విభిన్న కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను మెప్పిస్తుంది ఈ కేరళ కుట్టి. ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళం భాషలలో చేతినిండా సినిమాలతో బిజీగా ఉంది ఈ ముద్దుగుమ్మ.

# దళపతి విజయ్ సినిమాకు మరో షాక్



జన నాయగన్ (తెలుగులో జన నాయకుడు) ఇబ్బందులు ఇప్పట్లో తీరేలా లేవు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల కావాల్సి ఉంది. అయితే, సెన్సార్ సమస్య ల కారణంగా ఈ మూవీ అనూహ్యంగా వాయిదా పడింది. ఇప్పటికీ ఈ మూవీ నిర్మాతలు కోర్టు చుట్టూనే తిరుగుతున్నారు. దీంతో జన నాయగన్ సినిమా విడుదలయితే చాలు అనే స్థితిలో అభిమానులు ఉన్నారు. ఇప్పుడు ఆు ప్లాట్?ఫామ్ నుంచి ఈ సినిమా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని చెబుతున్నారు. దీంతో చిత్ర బృందం ఆందోళనలు మరింత పెరిగాయి. ‘జన నాయగన్’ దళపతి విజయ్ కెరీర్?లో చివరి సినిమా. దీని తర్వాత ఆయన పూర్తిగా రాజకీయాలకే పరిమిత కానున్నారు. ఇందుకోసం ఇప్పటికే రాజకీయ పార్టీ ప్రారంభించి ఎన్నికల ర్యాలీలు నిర్వహిస్తున్నారు విజయ్.ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో ‘జన నాయగన్’ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను రూ.120 కోట్లకు సొంతం చేసుకుంది. ఈ సినిమా అసలు విడుదల తేదీ జనవరి 9. దీని ప్రకారం, అమెజాన్ ఆు విడుదల తేదీని నిర్ణయించింది. అయితే, ఈ సినిమా ఇంకా థియేటర్లలో విడుదల కాలేదు. దీని కారణంగా, ఆు కంపెనీ నుంచి నిర్మాతలపై ఒత్తిడి పెరుగుతుందని సమాచారం. ఒప్పంద నిబంధనల ఉల్లంఘన కింద నిర్మాతల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడమా?, లేదా అగ్రిమెంట్ మొత్తాన్ని తగ్గించుకోవడమా ?అన్న ప్లాన్ లో అమెజాన్ ప్రైమ్ ఓటీటీ సంస్థ ఉన్నట్లు సమాచారం.మేనకోడలి ట్యాలెంట్ చూసి మురిసిపోయిన మెగాస్టార్.. వీడియోజన నాయగన్ చిత్రానికి సెన్సార్ సర్టిఫికెట్ మంజూరు చేయకపోవడంపై ఆ బృందం కోర్టును ఆశ్రయించింది. అక్కడ కూడా ఆ బృందం ఎదురుదెబ్బలు ఎదుర్కొంటోంది. మరోవైపు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తేదీలు త్వరలో ఖరారుకానున్నాయి. దీంతో ఈ చిత్రం విడుదలకు మరిన్ని ఆటంకాలు ఎదురవుతాయి. దీంతో నిర్మాతలను మరింత ఆందోళనకు గురవుతున్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794